quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 219 | బుధవారం, మే 01 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక



## మళ్లీ అమ్మాయిలదే
# హవా

- టెన్త్ పరీక్షల ఫలితాలు విడుదల
- ఫలితాల్లో 91.31 ఉత్తీర్ణత శాతం నమోదు
- నిర్మల్ ఫస్ట్..వికారాబాద్ లాస్ట్
- జూన్ 3 నుంచి 13 వరకు సప్లిమెంటరీ పరీక్షలు

**హైదరాబాద్,ఏప్రిల్30క్విక్ టుడే :** తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు బషీర్‌బాగ్‌లోని ఎస్సీఈఆర్టీ కార్యాలయంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం పది ఫలితాలను విడుదల చేశారు. టెన్త్ ఫలితాల్లో 91.31 ఉత్తీర్ణత శాతం నమోదైంది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. 3,927 స్కూల్స్‌లో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఆరు స్కూల్స్‌లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదైంది. గతేడాది 89.60 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఈ ఏడాది 91.31 శాతానికి పెరిగింది. మొత్తం 5,05,813 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 4,91,862 మంది

మిగతా 4లో...



## పదేళ్లలో తెలంగాణకు ఇచ్చింది
# గాడిద గుడ్డు



- అధికారం కోసం రాముడినీ వదలని బిజెపి
- తెలంగాణ ఏర్పాటునే విమర్శించిన మోడీ
- రిజర్వేషన్ల రద్దుకు కుట్ర పన్నుతున్నారు
- కరీంనగర్ ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి విమర్శలు

**కరీంనగర్,ఏప్రిల్30క్విక్ టుడే :** పదేళ్లలో తెలంగాణకు మోడీ ఇచ్చింది..గాడిద గుడ్డు అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అధికారం కోసం బిజెపి..రాముడిని కూడా వదలటం లేదని విమర్శించారు. కళ్యాణం జరగకముందే అక్షింతలు పంచి శ్రీరాముడిని అవమానించారని బిజెపిపై నిప్పులు చెరిగారు. కరీంనగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన సభలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..పదేళ్లలో కరీంనగర్ గడ్డకు బండి సంజయ్ చేసింది ఏం లేదన్నారు. పార్లమెంట్ సాక్షిగా మోడీ.. తెలంగాణ ఏర్పాటును అవమానించారు. మోడీ తెలంగాణ తల్లిని అవమానిస్తుంటే.. బండి సంజయ్ చూస్తూ ఉండిపోయాడని మండిపడ్డారు. ప్రధాని మోడీపై విమర్శలు గుప్పించారు సీఎం రేవంత్ రెడ్డి. 10 ఏళ్లు ప్రధానిగా ఉండి తెలంగాణకు మోడీ ఇచ్చిందేమి లేదన్నారు. తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చారని విమర్శించారు. కర్ణాటకకు చెంబు, ఏపీకి మట్టి, చెంబుడు నీళ్లు, తెలంగాణకు గాడిద గుడ్డు ఇవే మోడీ పదేళ్లలో ఇచ్చారని విమర్శించారు. 2014 లో సోనియమ్మ తెలంగాణకు ఇచ్చిన హామీలను మోడీ అమలు చేయలేదని ఆరోపించారు. జమ్మికుంటలో కాంగ్రెస్ పార్టీ

మిగతా 4లో...

## కేజ్రీవాల్ అరెస్ట్‌పై
# సుప్రీం విచారణ

- శుక్రవారం లోగా సమాధానం చెప్పాలి
- ఈడీని ఆదేశించిన న్యాయస్థానం



వివరాలు 4లో

## భారత్‌ను అప్పుల ఊబిలోకి నెట్టిన
# కాంగ్రెస్

- అబద్దాలు, ఓటుబ్యాంక్ రాజకీయాలు
- బిజెపి పదేళ్లలో దేశం ఎంతో అభివృద్ధి
- రాష్ట్రంలో బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పయనం
- డబుల్ ఆర్ ట్యాక్స్‌తో కాంగ్రెస్ వసూళ్లు
- మరోమారు బిజెపికి ఓటేస్తే మరింత అభివృద్ధి
- మెదక్ ప్రచారంలో ప్రధాని మోడీ పిలుపు



**మెదక్,ఏప్రిల్30క్విక్ టుడే :** తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో ఎన్నికల వేడి కొనసాగుతూనే ఉంది. ఎన్నికలకు మరికొన్ని రోజులే సమయం ఉండటంతో అన్ని పార్టీలు ప్రచారంలో జోరు పెంచేశాయి. ఈ తరుణంలో ప్రధా ని నరేంద్ర మోదీ తెలంగాణకు విచ్చేశారు. తెలంగాణలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లోఎక్కువ సీట్లు దక్కించుకోవాలన్నదే టార్గెట్‌గా కమల నాథులు పావులు కదుపుతున్నారు. ఇందుకోసం ఢిల్లీ నుంచి నేతలు తెలంగాణలో వాలిపోతున్నారు. ఇప్పటికే కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణ ఎన్నికల ప్రచారంలో పాల్గొనగా.. తాజాగా మోదీ విచ్చేశారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్, మెదక్

మిగతా 4లో...



## లోక్‌సభ ఎన్నికల్లో
# 400 కు పైగా సీట్ల లక్ష్యం

- బిజెపి పనితీరుకు ప్రజలు పట్టం కడతారు
- కాంగ్రెస్ మునిగిపోతున్న నావ - రాజ్‌నాథ్

**భోపాల్,ఏప్రిల్30క్విక్ టుడే :** లోక్‌సభ ఎన్నికల్లో 400 కు పైగా సీట్ల లక్ష్యాన్ని బీజేపీ సాధించి తీరుతుందని , కేంద్రంలో మూడోసారి తమ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని దేశ ప్రజల స్థిర నిశ్చయంతో ఉన్నారని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ పొత్తు తమపై ఎలాంటి ప్రభావం చూపించదని, కేంద్ర ప్రభుత్వ పథకాల

మిగతా 4లో...

## నయా గోబెల్స్
# కెసిఆర్

- అబద్దాల ప్రచారంపై మండిపడ్డ సిఎం రేవంత్
- గతేడాది ఓయూ వార్డెన్ లేఖ విడుదల



వివరాలు 4లో



# అమిత్ షాను ఆవరించిన కెసిఆర్ ఆత్మ

- అందుకే ఢిల్లీ పోలీసులను పంపారు - తెలంగాణకు పట్టిన చీడ కెసిఆర్ - దేశంలో జరగబోయేవి ఫైనల్స్
- ఇందులో కాంగ్రెస్‌ను గెలిపించాలి - బిఆర్ఎస్, బిజెపిల మధ్య అవగాహన ఉంది - పరకాల జనజాతర సభలో రేవంత్ రెడ్డి

**వరంగల్,ఏప్రిల్30క్విక్ టుడే :** కేసీఆర్ ఆత్మ అమిత్ షాను ఆవహించిందని.. అందుకే తనపై ఢిల్లీలో కేసు పెట్టారని సిఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. అమిత్ షా ఢిల్లీ నుంచి కాంగ్రెస్ భవన్ కు పోలీసులను పంపారని రేవంత్ రెడ్డి అన్నారు. పరకాల జన జాతర సభలో రేవంత్ రెడ్డి కేసీఆర్, నరేంద్ర మోదీలపై మండిపడ్డారు. దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీల

మిగతా 4లో...

# పార్లమెంట్ ఎన్నికల్లో ఆరెస్సెస్, బీజేపీని ఓడిద్దాం

**రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను కాపాడుకోవడం మనందరి బాధ్యత**

**కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు సీపీఎం మద్దతు**

**సీపీఎం కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి**



**చెన్నూర్, ఏప్రిల్ 30. క్విక్ టుడే న్యూస్:** చెన్నూరు, కోటపల్లి, వేమనపల్లి, భీమారం మండలాల పరిధిలో గల సీపీఎం ముఖ్య కార్యకర్తలు, నాయకులు, శాఖ కార్యదర్శుల విస్తృత స్థాయి సమావేశం సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బోడెంకి చందు అధ్యక్షతన చెన్నూరు పట్టణ కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి సంకె రవి హాజరై మాట్లాడారు. ఆరెస్సెస్ నాయకత్వంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గత 10 సంవత్సరాల పాలనలో ప్రజలకిచ్చిన హామీలను ఒక్కటి కూడా అమలు చెయ్యలేదని, పైగా పేదరికాన్ని, మోసాలను పెంచి పోషించిందని, ఉపాధి హామీ పనులకు కూలీలకు దూరం చెయ్యడం కోసం రెండు పోటోల పద్ధతి తీసుకువచ్చిందని, రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దు చెయ్యడం కోసం కుట్రలు చేసిందని, మళ్ళీ అధికారంలోకి వస్తే మనుధర్మ శాస్త్రన్ని రాజ్యాంగంగా అమలు చేస్తామని చెప్పుతుందని, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూలంగా పంట భూములు, ఇండ్లు బ్యాక్ వాటర్ ముంపులో గత 4 సంవత్సరాలుగా మునిగిపోతున్నాయని, ప్రజలు సర్వం కోల్పోతున్నారని, మే 13న జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించడం వల్లనే ప్రజలకు ఉపయోగం జరుగుతుందని, ఇండియా కూటమిలోనీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన గడ్డం వంశీ కృష్ణను గెలిపించాలని సీపీఎం పార్టీ అధిష్టానం పిలుపునిస్తున్నదని, కావున పార్టీ పిలుపు మేరకు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీని గెలిపించేందుకు అందరూ పాటుపడాలని రవి సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎర్మ పున్నం, పార్టీ సభ్యులు ఉమారాణి, సిడం సమ్మక్క, బండారి రాజేశ్వరి, రాతిపల్లి నాగేష్, ఆత్రం శ్రావణ్,జమున, రమాదేవి, కుమార్, రేణుక, సహన బేగం, బూధక్క, సరిత, స్వప్న, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వివేక్ తన ఆస్తులను కాపాడుకోవడం కోసమే ఆరాటం

**జైపూర్ మండల కేంద్రంలో వివేక్ పై ధ్వజమెత్తిన గోమాస శ్రీనివాస్**

**చెన్నూర్, ఏప్రిల్ 30. క్విక్ టుడే న్యూస్:**
జైపూర్ మండల బీజేపీ యువ నాయకుడు దూట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో దుబ్బపల్లి ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన భారీ సభలో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ పై ధ్వజమెత్తారు. ఎస్సీ రిజర్వేషన్ ను ఆసరాగా చేసుకొని యాభై ఏళ్లుగా పెద్దపల్లిలో దోచుకున్న ఆస్తులను కాపాడుకోవడం కోసమే వివేక్ పదవుల కోసం పాకులాడుతున్నాడే తప్ప ప్రజా శ్రేయస్సు కోసం కాదనే విషయాన్ని ఇప్పటికైనా ప్రజలు తెలుసుకోవాలని ఆయన పేర్కొన్నారు. చెన్నూరులో వివేక్, బెల్లంపల్లిలో తన సోదరుడు వినోద్ కు అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మరోసారి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా రాజకీయ అనుభవం లేని వివేక్ కుమారుడు గడ్డం వంశీని ఎంపిక చేయడంలో వారి ఆంతర్యం ఏంటో ప్రజలు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఒకే కుటుంబంలోని వారే రిజర్వేషన్ ను ఆసరాగా చేసుకొని మరో దళిత బిడ్డకు అవకాశం లేకుండా చేయడమే కాక దళితులను కార్యకర్తలాగే ఉంచే కుట్ర జరుగుతుందని ఆయన ఆరోపించారు. నేడు దళితులకు సమాజంలో ప్రత్యేక స్థానం ఏర్పాటు చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని, బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతీ ఒక్క దళితుడు తలెత్తుకుని తిరిగే రోజులు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



కేంద్రంలో మరో మారు మోడీ ప్రభుత్వమే రానుందని, పెద్దపల్లిలో వివేక్ కుటుంబ పాలనకు స్వస్తి పలికి తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే పెద్దపల్లిని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు నడిపించి, నిరుపేదలకు అండగా ఉంటానని గోమాస శ్రీనివాస్ హామీ ఇచ్చారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ పాలనకు, కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై జైపూర్ మండలంలోని పలు గ్రామాల ముఖ్య నేతలు, ప్రజలు దాదాపు వెయ్యి మంది దూట రాజ్ కుమార్ అధ్యక్షతన బీజేపీ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించగా, వారిని పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు రఘునందన్ బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో బీజేపీ పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తూ, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని బీజేపీ యువ నాయకుడు రాజ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ బీజేపీ ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, ఆరుముల్ల పోషం, సుందిళ్ల మల్లేష్, చెన్నూరు సమ్మయ్య, డాక్టర్ రఘునందన్, పోట్టాల నాగరాజు, రామగిరి శ్రీపతి, మేడి రాజశేఖర్, సంతోష్, మొగిలి, చంద్రమౌళి, కుమారస్వామి, తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం రక్షణ కోసం పోరాడండి

**చెన్నూర్ లో కరపత్రాలు రిలీజ్ చేసిన IFTU జిల్లా కార్యదర్శి బి.గోపినాథ్**

**చెన్నూర్, ఏప్రిల్ 30. క్విక్ టుడే న్యూస్:**
చెన్నూర్ మండల కేంద్రంలో కరపత్రాలు రిలీజ్ చేస్తూ IFTU జిల్లా కార్యదర్శి బి.గోపీనాథ్ మాట్లాడుతూ.మోడీ మతతత్వం నుండి లౌకిక, ప్రజాస్వామిక,కార్మిక హక్కులు, ప్రభుత్వరంగ రక్షణకై, భారత రాజ్యాంగం రక్షణకై పోరాడండి.చికాగో అమరవీరుల స్ఫూర్తితో పోరాటం చేసినప్పుడే వారికి మనవిచ్చే గౌరవం మర్యాద ఘనమైన నివాళులు.138వ 'మేడే' సందర్భంగా IFTU పిలుపునిచ్చారు. కార్మిక రంగం రక్తం కరిగించి సృష్టించి కున్న ప్రభుత్వ సంస్థలన్నీ కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్తూ, 44 కార్మిక చట్టాలను నాలుగు కోడగా మార్చి కార్పొరేట్ కంపెనీలకు కార్మిక రంగాన్ని కట్టు బానిసలుగా చేయడం లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం పెట్టుకుంది అన్నారు. వందల సంవత్సరాల నుంచి ప్రైవేట్ కర్ణ కాకుండా సచ్చేందంగా ఎవరి పొలాల్లో వాళ్ళు పనిచేసుకుంటూ ఆ పొలంలో రైతు కూలీగా, కష్టనష్టాలతో సాగుతున్న వ్యవసాయ రంగం పై కార్పొరేట్ల కన్ను పాడింది.వ్యవసాయ చట్టాల పేరుతో రైతులను భారీ కార్పోరేట్ కంపెనీలకు అప్పజెప్పే విధంగా మూడు చట్టాలు తీసుకొచ్చారు.మీ కార్పోరేట్ చట్టాలు మాకు వద్దు.ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫారసు అమలు



చేయాలి.మినిమం సపోర్ట్ ప్రైస్ చట్టం చేయాలి అంటే మాత్రం చేయకుండా. రైతుల్ని నాశనం చేసే చట్టాలు చేయడం వెనుక కార్పోరేట్ కంపెనీలు ఉన్నాయి. గత పది సంవత్సరాల బిజెపి పరిపాలనలో కార్మికులకు రైతులకు చదువుకున్న విద్యార్థులకు సమస్త రంగాల్లో పనిచేస్తున్న ఏ ఒక్కరికి సహాయం అందకుండా పోయింది. జీఎస్టీ పేరుతో ప్రతి ఒక్కరి దగ్గర వసూలు చేశారు.

ప్రభుత్వం దగ్గర డబ్బు ఉంటేనే స్కూల్ గానీ హాస్పిటల్ గానీ రోడ్లు గాని అనేక రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని. జీఎస్టీ కట్టటం కానీ మోసమే జరిగింది.

చేసిన అభివృద్ధి చెప్పుకొని ఓట్లు అడగాల్సింది పోయి కులం పేరుతో మతం పేరుతో దేవుళ్ళ పేరు ఓట్లు అడగటం బిజెపి పార్టీకి సాధ్యం అవుతుంది అన్నారు. మతోన్మాద బీజేపీని ఓడించండి లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అంటూ పిలిపించారు.


ఆదివారం కాకతీయ యూనివర్సిటీలో లౌకిక ప్రజాస్వామ్య సదస్సు నిర్వహిస్తున్న నిర్వాహకులపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో IFTU చెన్నూర్ డివిజన్ కమిటీ అధ్యక్షులు మాసాని రమేష్ చెన్నూరి స్వామి తెలంగాణ మోటార్ వర్క్స్ యునియన్ నాయకులు అఖిల్,సుధాకర్,సాయి,సంతోష్ పాల్గొన్నారు.



## శ్రీశ్రీ కళావేదిక, మంజీర సంఘం ఆధ్వర్యంలో

# శ్రీశ్రీ జయంతి వేడుకలు

**చెన్నూర్, ఏప్రిల్ 30. క్విక్ టుడే న్యూస్ :** చెన్నూరు పట్టణంలో శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షురాలు మామిడి అక్షిత ,మంజీర సంఘం ఆధ్యక్షుడు బొడ్డు మహేందర్ గారి ఆధ్వర్యంలో శ్రీరంగం శ్రీనివాస్ గారి జయంతి జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశ్రీ గారు చిన్న వయసులోనే సమాజం కోసం కలానికి కన్నీళ్లని అద్ది కవనాలు సాగించారు, అతని మహాప్రస్థానం ఈ రోజుకి యువతలో అభ్యుదయాన్ని పెంచుతుంది , సామాజిక సమస్యల పైన విప్లవ భావాలను రచనాశైలిగా మార్చుకొని ముందుకెళ్లిన శ్రీశ్రీ గారి ప్రయాణం మనందరికీ ఆదర్శం అన్నారు . కార్యక్రమంలో మంజీర సంఘం కార్యదర్శి మేకల రామస్వామి గారు , వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిడి బాపు గారు ,సభ్యులు మామిడి పోచయ్య ,మౌనిక, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

PLOTS FOR SALE

JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD, WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# సునీతా మహేందర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా పని చేయాలి

**టీపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్**





**మేడ్చల్, క్విక్ టుడే న్యూస్ :** మల్కాజ్ గిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా ఈరోజు మేడ్చల్ మున్సిపాలిటీ లోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ తోటకూర వజ్రేష్ యాదవ్ డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ప్రచారం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలను కలుసుకొని కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలను వివరించి చెయ్యి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కౌన్సిలర్లు, కంటెస్టెంట్ కౌన్సిలర్లు , యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, అన్ని అనుబంధ సంఘాలు, మాజీ ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి ఫలితాలలో ఏకలవ్య స్కూల్ అగ్రస్థానం



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 30.(క్విక్ టుడే ) :** తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి ఫలితాలు నల్గొండ పట్టణంలోని ప్రేరణ స్కూల్ విద్యార్థులు 16 మంది 10/10 జిపిఏ సాధించారు. ఎనిమిది మంది విద్యార్థులు 9.8 జిపిఎస్ సాధించారు. 15 మంది విద్యార్థులు 9.7 జిపిఎస్ సాధించారు. 17 మంది విద్యార్థులు 9.5 జిపిఎస్ సాధించారు. పదిమంది విద్యార్థులు 9.2 జిపిఎస్ సాధించారు. 12 మంది విద్యార్థులు 9.0 జిపిఎస్ సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను,పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి మారం శ్రీనివాస్ రెడ్డిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# టెన్త్ ఫలితాల్లో ప్రేరణ స్కూల్ విజయకేతనం









**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 30. (క్విక్ టుడే)** తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఎస్సి ఫలితాలలో నల్గొండ పట్టణం లోని పరనా స్కూల్ ఒక నూతన సృష్టించి స్టేట్ ఫస్ట్ సెకండ్ థర్డ్ ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు. స్టేట్ ఫస్ట్ 10 జి పి ఏ, వి భవ్య శ్రీ,2 సెకండ్ ర్యాంక్ 9.8, రిత్విక్ రెడ్డి,ఆకాంక్ష,నందిని,3 స్టేట్ థర్డ్ రాడు 9.7 జిపిఏ 13 సాధించారు. అరె నా స్కూల్ విద్యార్థులు 51 మంది 9 పైకి జిపిఎస్ సాధించి అత్యధిక అత్యధికమైన ఫలితాలు సాధించారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయ బృందానికి పాఠశాల కరస్పాండెంట్ ఏ విష్ణువర్ధన్ రెడ్డి అభినందించే శుభాకాంక్షలు తెలిపారు.

# పదవ తరగతి ఫలితాలలో ఆల్ఫా ప్రభంజనం




**నల్లగొండ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 30. (క్విక్ టుడే)** : నల్లగొండ ఆల్ఫా పబ్లిక్ స్కూల్ రామగిరి పదో తరగతిలో ప్రభంజనం సృష్టించారు . ఎస్ వైష్ణవి 10/10.పి శివాని 10 /10. ఎస్.కె అబ్దుల్ ముజాహిద్ 10 /10.పి.సౌమ్యశ్రీ 9.3,ఎం కీర్తన 9.3, జి. శివ రామ్ చరణ్ 9.3, ఎన్ పల్లవి 9.3 మార్పులు సాధించారు. ప్రతిపగలరు ప్రతిభ కనబడుతున్న విద్యార్థులను అల్ప స్కూల్ కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్. నరసింహ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నజీమ్ మేడం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల విధులపై మే 2 నుంచి శిక్షణ

## జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన



**నల్లగొండజిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 30.(క్విక్ టుడే) :**
నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం లో ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ, ఇతర పోలింగ్ సిబ్బందికి మే 2 నుంచి 4 తేదీ వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ను ఎన్నికల పరిశీలకుల సమక్షంలో పూర్తి చేయడంతో పాటు, ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు వారిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, ఈ ఉత్తర్వులను మే ఒకటి నాటికి సంబంధిత అధికారులు పంపిణీ చేయాలని ఆదేశించారు. రెండో విడత శిక్షణ కార్యక్రమాలు ప్రతిరోజు ఉదయం 9 గంటలకు మధ్యాహ్నం రెండు గంటలకు రెండు విడతల శిక్షణ కార్యక్రమాలు వారికి విధులు కేటాయించిన అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో నిర్వహించడం జరుగుతుందని ఆమె వెల్లడించారు .ఎన్నికల విధులకు నియమించబడిన పివో ,ఏపీవో, ఇతర పోలింగ్ సిబ్బంది తప్పనిసరిగా శిక్షణ కార్యక్రమాలకు హాజరుకావాలని, లేనట్లయితే ఎన్నికల నిబంధనల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. మండల స్థాయిలో ఎంపీడీవో, ఎంఈఓ లు ఎన్నికల విధులకు నియమించబడిన సిబ్బందికి ఉత్తర్వులను అందజేసే ఏర్పాట్లు చేయాలని, ప్రత్యేకించి విద్యాశాఖకు సంబంధించిన ఉద్యోగులకు ఎంఈఓ ద్వారా, ఇతర ఉద్యోగులకు ఎంపీడీవో ద్వారా అందజేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి అధికారులు వారి పరిధిలో పనిచేసే మండల, డివిజన్ స్థాయి అధికారులకు ఎన్నికల విధులకు నియమించబడిన ఉద్యోగులకు తక్షణమే ఉత్తర్వులు జారీ చేసి శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మే 2 ,3 తేదీలలో పి ఓ, ఏపీఓ లకు ఉదయం 9 గంటలకు, మధ్యాహ్నం రెండు గంటలకు శిక్షణ తరగతులు ఉంటాయని ,4 వ తేదీ ఉదయం 9 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు ఇతర పోలింగ్ సిబ్బందికి శిక్షణ తరగతులు ఉంటాయని, ఆమె తెలిపారు. ట్రైనింగ్ కు సంబంధించిన పూర్తి వివరాలు ,శిక్షణ ఇచ్చే స్థలం, తేదీ, ఇతర వివరాలు ఉత్తర్వుల కాపీలో సంబంధిత ఉద్యోగులకు వ్యక్తిగతంగా పంపించినట్లు కలెక్టర్ తెలిపారు.

# గిరిజనులను రాష్ట్రపతి చేసిన ఘనత బిజెపిదే

## బిజెపి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి





**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 30.(క్విక్ టుడే) :**
భారతదేశ చరిత్రలోనే గిరిజనులు మొట్టమొదటిసారిగా రాష్ట్రపతి చేసిన ఘనత భారతీయ జనతా పార్టీకే దక్కిందని బిజెపి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి కొనియాడారు. మంగళవారం నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా పట్టణంలో ఏర్పాటు చేసిన గిరిజన మోర్చా సమ్మేళనంలో పాల్గొన్న నల్లగొండ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే గిరిజనులను మొట్టమొదటిసారిగా రాష్ట్రపతి చేసిన ఘనత బిజెపి పార్టీది అని తెలియజేశారురాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు మోసం చేసిందని తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ అంటే స్కాం ల పార్టీ అని అన్నారు. జానారెడ్డి కుటుంబంలో వాళ్లే రాజకీయాలు తప్ప వేరే వాళ్ళు రాజకీయాలు చేసే పరిస్థితి లేదు ఒక కొడుకు ఎమ్మెల్యే ఒక కొడుకు ఎంపీగా పోటీగా చేస్తుండు వాళ్లకి వారసత్వ రాజకీయాలు తప్ప ప్రజలపై ప్రేమ లేదని తెలియజేశారు నల్లగొండ లోనే వారసత్వ రాజకీయాలు ఎక్కువగా ఉన్నాయని కోమటిరెడ్డి బ్రదర్స్ ఉత్తమ్ కుటుంబాలు వాళ్లకు పదవుల మీద తప్ప ప్రజల మీద ఏమాత్రం ప్రేమ లేదని తెలియజేశారు కావున ప్రతి ఒక్కరు బీజేపీకి ఓటు వేసి ఆశీర్వదించండి అభివృద్ధిని చూపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలునాయక్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి సూర్యాపేట అధ్యక్షులు భాగ్య రెడ్డి నల్లగొండ పార్లమెంట్ ప్రబారి చాడ శ్రీనివాస్ రెడ్డి గారు సాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంకణాల నివేదిత రెడ్డి డాక్టర్ రవి నాయక్ హుజూర్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ చల్లా శ్రీలత రెడ్డి నల్లగొండ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు బాలాజీ నాయక్ నాయకులు కార్యకర్తలు బూత్ అధ్యక్షులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విజయకేతనం

## మండల పరిధిలో బాలికలదే పై చేయి



**కొండపాక, క్విక్ టుడే :** ఈ సంవత్సరం పదో తరగతి వార్షిక ఫలితాలలో మండల పరిధిలో కొండపాక బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఏ వైష్ణవి 10 జిపిఎ సాధించి మండల స్థాయిలో ప్రథమురాలుగా నిలిచింది. 9.8 జిపిఏ ముగ్గురు విద్యార్థులు నల్ల హారిక, కోలు అనుష, పూజిత, ముగ్గురు విద్యార్థులు నల్ల చరన్య, జింక శృతి, అంబాటి సంయుక్త 9.7 జిపిఏతో మండలంలో ఉత్తమ ఫలితాలు సాధించారు. 100% ఉత్తీర్ణత సాధించడమే కాకుండా హాజరైన విద్యార్థులలో 60 శాతం పైగా విద్యార్థులు 9 మరియు ఆ పై స్థాయి గ్రేడు సాధించి మండల స్థాయిలో అత్యుత్తమ ఫలితాలను సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. విటల్ నాయక్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధన కోసం నవంబర్ నుంచి ప్రవళికబద్ధంగా పనిచేసామని, దాని ఫలితాలను ఇప్పుడు చూస్తున్నామని అన్నారు. మండల స్థాయిలో అన్ని పాఠశాల కంటే అత్యుత్తమ ప్రతిభ కనపరచడానికి సహకరించిన ఉపాధ్యాయులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కొండపాక మండల జెడ్పిటిసి అశ్విని ప్రశాంత్ మాట్లాడుతూ మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వైష్ణవి ముందు భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైనటువంటి శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ విజయానికి సహకరించినటువంటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. ఇదే స్ఫూర్తితో వచ్చే సంవత్సరం ఇంకా అత్యుత్తమైనటువంటి ఫలితాలు సాధించడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పాఠశాల కమిటీ చైర్మన్ యాద లక్ష్మి డిసిఇబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, జెడ్పిటిసి అశ్విని ప్రశాంత్, సర్పంచ్ మాధురి, మాజీ ఎంపీపీ శ్రీ బొద్దుల కనకయ్య, మాజీ ఎస్ఎంసి చైర్మన్ బుద్ధి రాములు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందాన్ని ఉత్తమ ఫలితాలు సాధించినందుకు గాను అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వైష్ణవిని మరియు వారి తల్లిదండ్రులను ప్రశాంత్, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు శాలువాతో ఘనంగా సన్మానించారు.



# ఎస్ ఎస్ సి ఫలితాల్లో శ్రీ రాగా ప్రభంజనం

## విద్యార్థులను సన్మానించిన కరస్పాండెంట్ మల్లారపు వరప్రసాద్ డైరెక్టర్ కవిత







**కొత్తగూడెం ఏప్రిల్ 29, క్విక్ టుడే న్యూస్ :** కొత్తగూడెం, మునిసిపాలిటీ పరిధి లోని శ్రీ రాగా స్కూల్ విద్యార్థులు ఎస్ఎస్ సీ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారని కరస్పాండెంట్ మల్లారపు వరప్రసాద్ డైరెక్టర్ కవితలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అతి తక్కువ ఫీజు తో కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా చదువుతో పాటు,అనేక పోటీ పరీక్షల్లో విద్యార్థులను తీర్చి దిద్దుతూ జిల్లా, రాష్ట్ర స్తాయి మరియు జాతీయ స్థాయిలో అనేక అవార్డులు,గోల్డ్ మెడల్స్ ,మెరిట్ సర్టిఫికెట్స్ , స్కాలర్షిప్ లు సాధించేలా కృషి చేస్తున్నదని, విద్యార్థులు ఉన్నతమైన ఉద్యోగాల్లో స్థిర పడేలా ఉన్నతమైన చదువును అందిస్తుందన్నది కేవలం శ్రీ రాగా ఉపాధ్యాయ సిబ్బందినే అని అన్నారు. అదే స్ఫూర్తి తో ఈ రోజు ఎస్ఎస్ సి 2024 ఫలితాల్లో రాష్ట్రంలోనే కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా శ్రీ రాగ స్కూల్ విద్యార్థిని విద్యార్థినిలు అగ్రగామిగా నిలిచారని అన్నారు. జిపిఏ – 9.7/10, 9.5/10 సాధించి స్కూల్ టాపర్స్ గా ఎస్.నవదీప్ ఎండి. ఆలియా లు నిలిచారని అన్నారు. రాష్ట్రస్థాయి ఉత్తమ ఫలితాలలో జి పి ఏ ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ మల్లారపు.వర ప్రసాద్, డైరెక్టర్ మల్లారపు.కవిత మరియు ఉపాధ్యాయులు రాంబాబు, సంధ్య ,శ్రీలత,ప్రసాద్,సర్వేశ్వర రావు , యాస్మేన్ , కౌసర్, శ్రీధర్ , ప్రభాకర్, మాధవి , హైందవి, పూజిత , హసీనా , శ్రీలత, నాగ మణి, భవ్య లు పుష్పగుచ్ఛం చేతికి అందించి ఘనంగా సన్మించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు.

**(మొదటి పేజీ తరువాయి)**

# టెన్త్ ఫలితాలు విడుదల

విద్యార్థులు పాస్ అయ్యారు. టెన్త్ ఫలితాల్లో నిర్మల్ జిల్లా 99.05 శాతంతో ప్రథమ స్థానంలో నిలవగా, 65.10 శాతంతో వికారాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచింది. సిద్దిపేట 98.65 శాతంతో రెండో స్థానంలో, రాజన్న సిరిసిల్ల జిల్లా 98.27 శాతంతో మూడు స్థానంలో నిలిచింది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈసారి కూడా పదో తరగతి ఫలితాల్లో అమ్మాయిలు సత్తా చాటారు. బాలురు కంటే 3.81 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఇక ప్రైవేట్ విద్యార్థుల్లో 49.73 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. వీరిలో బాలురు 47.40 శాతం, బాలికలు 54.14 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రైవేట్‌లో కూడా బాలురు కంటే బాలికలు 6.74 శాతం అధికంగా ఉత్తీర్ణత పొందారు. ఈ సంవత్సరం 3927 పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత నమోదైంది. కేవలం 6 పాఠశాలల్లో మాత్రమే జీరో పాస్ పర్సెంటైల్ నమోదైంది.ఈ ఏడాది టెన్త్ వార్షిక పరీక్షలను మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించారు. వీటికి 5,08, 385 విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 2,57,952 మంది బాలురు, 2,50,433 మంది బాలికలు ఉన్నారు. ఇకపోతే టెన్త్ ఫెయిలైన విద్యార్థులకు జూన్ 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు.

ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ కొనసాగనుంది. ఫెయిలైన విద్యార్థులు సంబంధిత పాఠశాలల్లో మే 16వ తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించాలి. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు 15 రోజుల పాటు అవకాశం కల్పించారు. రీకౌంటింగ్‌కు రూ. 500, రీవెరిఫికేషన్‌కు రూ. 1000 చెల్లించాల్సి ఉంటుంది.

# పదేళ్లలో తెలంగాణకు ఇచ్చింది గాడిదగుడ్డు

జన జాతర సభలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిని సంపి బిడ్డను బతికించారని మోదీ పార్లమెంట్ సాక్షిగా అన్నారని.. నరేంద్ర మోదీ తెలంగాణను అవమానించినప్పుడు బండి ఎందుకు మౌనంగాఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు నిజామాబాద్ గుండు, కరీంనగర్ అరగుండు చేసిందేమి లేదని విమర్శించారు. ఇప్పుడు వచ్చి మాయమాటలతో తెలంగాణను ఆక్రమించుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ చేతిలో కరీంనగర్, పాలమూరు జిల్లాలు బందీ అయ్యాయని విమర్శించారు. సెమీ ఫైల్స్ లో కేసీఆర్ ను ఓడించినట్టు ఫైనల్స్ లో బీజేపీ, నరేంద్ర మోదీని ఓడించాలని కోరారు. ఇకపోతే రిజర్వేషన్లపై బిజెపి కుట్ర చేస్తోందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేసేందుకు మోడీ, అమిత్ షాలు కుట్రలు చేస్తున్నారని చెప్పారు. గత పదేళ్లలో పాలమూరు, కరీంనగర్ జిల్లాలు కెసిఆర్ చేతుల్లో బంది అయ్యాయని చెప్పారు. ఈ జిల్లాలకు కెసిఆర్ ఏం చేయలేదన్నారు. సెమీఫైనల్స్ లో కెసిఆర్ ను చిత్తుగా ఓడించారు.. ఇప్పుడు ఫైనల్లో మరోసారి చిత్తుగా ఓడించాలని సిఎం రేవంత్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రి పొన్న ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌ను అప్పుల ఊబిలోకి నెట్టిన కాంగ్రెస్

అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్ధతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతూ భారత్‌ను కాంగ్రెస్ అవినీతి ఊబిలోకి నెట్టివేసిందని ఆరోపించారు. భాజపా ఎన్నికల ప్రచారంలో మెదక్ జిల్లా అల్లాదుర్గంలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని నరేంద్రమోదీ ప్రసంగించారు. ' కాంగ్రెస్ పాలనలో అవినీతి ఏ స్థాయిలో జరిగిందో, పదేళ్లలో దేశం ఎంతగా అభివృద్ధి చెందిందో అందరూ చూశారు. కాంగ్రెస్ ఎప్పుడూ అబద్దాలు, ఓటు బ్యాంకు రాజకీయాలు, అవినీతి చేస్తుంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట పంచ సూత్రాలతో పాలన చేస్తుంది. ఆ పంచ సూత్రాలు.. అవినీతి, అబద్ధాలు, మాఫియా, కుటుంబ పాలన, ఓటు బ్యాంకు రాజకీయాలు. దేశంలో మళ్లీ పాతరోజులు తీసుకురావాలని ఆ పార్టీ చూస్తోంది. ఆర్ఆర్ఆర్ సినిమా సూపర్ హిట్ అయిన సంగతి మీ అందరికీ తెలుసు. ఈరోజు తెలంగాణలో డబుల్ 'ఆర్' ట్యాక్స్‌పై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. వ్యాపారులు, గుత్తేదార్లు దొడ్డిదారిలో ఈ ట్యాక్స్ కడుతున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమా వల్ల ప్రపంచమంతా గర్వపడితే.. డబుల్ ఆర్ ట్యాక్స్‌తో దేశం సిగ్గుపడుతోంది. పారిశ్రామిక వేత్తల నుంచి వసూలు చేస్తున్న ఆర్ఆర్ ట్యాక్స్‌తో దిల్లీకి కప్పం కడుతున్నారు. గతంలో భారాస ఎలా అవినీతికి పాల్పడి తెలంగాణను దోచుకుందో.. ఇప్పుడు కాంగ్రెస్ అదే పని చేస్తోంది. దీనికి అడ్డుకట్ట పడాలంటే భాజపా అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. పొరపాటున కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మన వారసత్వ సంపద నుంచి కొత్త ట్యాక్స్ వసూలు చేస్తామంటున్నారు. తల్లిదండ్రులు సంపాదించిన దాంట్లో నుంచి 55శాతం ఆస్తి మన పిల్లలకు దక్కకుండా కాజేసేందుకు కుట్రలు పన్నుతోంది. ఇలాంటి భయానక నిర్ణయాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కాళేశ్వరం అతిపెద్ద కుంభకోణం. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో భారాస దోచుకుందని అప్పుడు ప్రతిపక్షంలోఉన్న కాంగ్రెస్ ఆరోపించింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ భారాసను కాపాడేందుకు ప్రయత్నిస్తోంది. అవినీతిలో ఈ రెండు పార్టీలు ఒక్కటేనని అన్నారు. రైతులను భగవత్ స్వరూపులుగా భాజపా చూస్తోంది. తెలంగాణలో 100 రోజుల్లో రుణమాఫీ చేస్తామని చెప్పి కాంగ్రెస్ రైతులను మోసం చేసింది. వరికి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామన్న ఆ పార్టీ హామీ నెరవేరలేదు. పేదలు ఎప్పటికీ పేదలుగానే ఉండాలని కాంగ్రెస్ చూస్తోంది. హైదరాబాద్‌లో పండుగలు జరుపుకోవాలంటే ఎన్నో ఆంక్షలు. ఓ వర్గం వారి ఓట్ల కోసం మిగతవావారిని ఇబ్బంది పెడుతున్నారు.

# ఒంటరి మహిళ భూమిని కబ్జా చేసిన రియల్టర్

**- కొందరు పోలీసులు, అధికార పార్టీ నాయకుల అండదండలు**

**- రియల్ ఎస్టేట్ వ్యాపారి పై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందించిన కోటా శివశంకర్**



**కొత్తగూడెం ఏప్రిల్ 29, క్విక్ టుడే న్యూస్ :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రీ రామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కాలేజీలో ఎన్నో సంవత్సరాలుగా తెలుగు లెక్చరర్ గా విద్యాబోధన చేసి కాలేజీ సిబ్బంది పట్ల విద్యార్థిని విద్యార్థుల హృదయాల్లో గూడు సంపాదించుకొనే విధంగా పేరు సంపాదించుకున్న దాస్యం రూత్ మేరీ అధ్యాపకురాలి 400 గజాల స్థలాన్ని కొత్తగూడెం విజయనగర్ కాలనీకి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి కాసాని శ్రీనివాసరెడ్డి అక్రమంగా కబ్జా చేశారని మంగళవారం ఒక ప్రకటనలో బాధను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాకు వచ్చే నెల నెల జీతం డబ్బులతో ఎంతో మంది పేద విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ఫీజులు కనీస అవసరాల కు ఆర్థిక సహాయం చేస్తూ మంచి పేరు తెచ్చుకున్నానని అన్నారు. తన భర్త సింగరేణి లో ఉద్యోగం చేస్తూ చనిపోయారని ప్రస్తుతం నేను ఒక్కతినే ఒంటరి జీవితం గడుపుతూ నాకు తోచినంత పేదలకు సహకారం చేస్తూ ఉన్నానని అన్నారు. నాకు ఉన్న 400 గజాల స్థలంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి అందులో పేద విద్యార్థిని విద్యార్థులకు ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అనుకున్నానని ఇంతలోనే నాకు మాయమాటలు చెప్పి స్థలానికి సంబంధించి ఒరిజినల్ డాక్యుమెంట్స్ మళ్లీ వెంటనే ఇస్తానని చెప్పి తీసుకెళ్లడని ఇప్పటివరకు నాకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒరిజినల్ డాక్యుమెంట్స్ గురించి అడిగినప్పుడల్లా రేపు మాపు అంటూ రోజులు గడిపాడు కానీ ఇంతవరకు నా చేతికి అందించలేదని వాపోయింది. ఇలాగే మాయమాటలు చెప్పి మాకు సంబంధించి ప్లాట్లు అమ్ముకొని మాకు డబ్బులు ఇవ్వకపోగా కొందరు పోలీసు అధికారులను అర్ధరాత్రి పూట ఫోన్లు చేయించి భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని మేరీ తెలిపారు. హూ కబ్జా విషయంపై స్థానిక కోర్టులో పిటిషన్ దాఖలు చేసినప్పటికీ అటువైపు ఇటువైపు లాయర్లతో భేరసారాలు మాట్లాడుకుని నాకు అన్యాయం చేశారని కళ్ళకు నిలుస్తున్నారు. మేరీ కి అమ్మిన పట్టేదారు మనవడు కాసాని శ్రీనివాస్ రెడ్డికి గాని మరి ఇతర ఎవరికి గానీ ఆ భూమిని అమ్మలేదని చెప్పిన వెనక పోయేసరికి కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా మెయిన్ స్టేట్ 170 ఆక్టివ్ ఉన్నందువల్ల ఇక్కడ భూములు అమ్మడం కొనడం చెల్లదు అని తెలియజేసినప్పటికిని కాసాని శ్రీనివాస్ రెడ్డి లెక్చరర్ మేరీ కి సంబంధించి 400 గజాల స్థలంలో భారీ షెడ్డును నిర్మాణం చేసుకొని తనది అన్నట్లుగా వివరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజు అర్ధరాత్రి వేళ పోలీసులు అంటూ ఫోన్లు చేస్తూ నన్ను బెదిరిస్తున్నారని ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని లేదంటే నిన్ను చంపేస్తామని ఫోన్లు చేస్తున్నారని అన్నారు. అలాగే నాకు ప్రాణహాని ఉందని తెలిపారు. ఈ సందర్భంగా తనకు తగిన న్యాయం చేకూర్చే విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ కలిసి వివరాలు తెలియజేసి విషయానికి సంబంధించి వినతి పత్రం కూడా ఎస్పీ రోహిత్ రాజుకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్పి రోహిత్ రాజు స్పందిస్తూ తప్పకుండా 400 గజాల భూ అక్రమనకు గురైన స్థలాన్ని పరిశీలించి తగిన న్యాయం చేకూరుస్తానని తెలిపారు.

అండదండలతో మా మేడం గారి ఆధీనంలో ఉన్న 400 గజాల స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా పట్టేదారు మనవడు అసలు నేను కాసాని శ్రీనివాసరెడ్డికి మిగతా ఎవరికి ప్లాట్లు అమ్మలేదని కోర్టులో కేసు వేసినారు కోర్టు కూడా వన్ ఆఫ్ సెవెంటీ యాక్ట్ లో కాసాని శ్రీనివాస్ రెడ్డి కి ఎటువంటి హక్కు ఉండదని ఎటువంటి స్వేచ్ఛ ఎటువంటి రిలీఫ్ ఇవ్వము అని కోర్టు చెప్పినప్పటికీ కోర్టు ఆదేశాలను అతిక్రమించి చట్టానికి వ్యతిరేకంగా అక్రమంగా అన్యాయంగా పది రోజుల్లోనే భారీ షెడ్డు నిర్మాణం చేసి మా అమ్మగారికి అన్యాయం చేసిన కాసాని శ్రీనివాస్ రెడ్డి పై అతనికి సహకరిస్తున్న అందరిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజు గారిని ఓల్డ్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో దాస్యం రూత్ మేరీ మేడమ్ గారికి అండగా మర్యాదపూర్వకంగా కోటా శివశంకర్ కలిసి పూర్తిగా సమస్యను వివరించడం జరిగింది మేడం గారికి ప్రాణహాని ఉందని పోలీసుల రూపంలోనే ప్రాణహాని ఉందని మరియు అదేవిధంగా కాసాని శ్రీనివాస్ రెడ్డి వల్లే కూడా ప్రాణహాని ఉందని పోలీసుల పేరుతో అర్ధరాత్రి ఫోన్లు చేసి మిమ్మల్ని అరెస్టు చేస్తారని మీరు ఊరు వదిలిపెట్టి వెళ్లిపోవాలని బెదిరింపులకు గురి చేస్తున్నారని దయచేసి మా మేడం గారికి రక్షణ కల్పిం చాలని కోటా శివ శంకర్ ఆధ్వర్యంలో దాస్యం రూత్ మేరీ మేడం గారు ఎస్పీ రోహిత్ రాజు గారిని కలవడం జరిగింది రోహిత్ రాజు గారు చాలా విషయాలు అడిగి తెలుసుకుని పూర్తిగా విచారణ చేసి అవతల వాళ్ళను కూడా పిలిచి విచారణ చేస్తానని మీకు ఖచ్చితంగా న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# కేజ్రీవాల్ అరెస్ట్‌పై సుప్రీం విచారణ

## శుక్రవారం లోగా సమాధానం చెప్పాలి
## ఇడిని ఆధేశించిన న్యాయస్థానం



**న్యూఢిల్లీ,ఏప్రిల్30:** ఎక్సైజ్ పాలసీ కేసుకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో తన అరెస్టును వ్యతిరేకిస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మంగళవా రంనాడు విచారణ జరిగింది. కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సమయంపై స్పందించాల్సిందిగా ఎన్‌ఫోర్స్ మె ంట్ డైరక్టరేట్ ని అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది. 'వ్యక్తి స్వేచ్ఛ అనేది చాలా ముఖ్యం' అని కోర్టు ఈ సందర్భంగా అభిప్రాయపడింది.లోక్‌సభ ఎన్నికలకు కొద్ది ముందు ఎందుకు తన క్లయింట్‌ను అరెస్టు చేయాల్సి వచ్చిందో చెప్పాలని కేజ్రీవాల్ తరఫు లాయర్ అభిషేక్ మను సింఘ్వి తన వాదనల సందర్భంగా ప్రశ్నించారు. దీనిపై అత్యున్నత న్యాయస్థానం స్పందిస్తూ, 'స్వేచ్ఛ అనేది చాలా ముఖ్యమైన అంశం' అని స్పష్టం చేసింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు అరెస్టుపై కేజ్రీవాల్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాలని ఈడీ తరఫు న్యాయవాదిని జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆదేశించారు. వచ్చే శుక్రవారం మధ్యాహ్నం లోగా స్పందన తెలియజేయాలని ఈడీకి గడువు విధించారు. కాగా, ఈ నెల ప్రారంభంలో కేజ్రీవాల్ అరెస్టును ఢిల్లీ హైకోర్టును సమర్థించింది.

# నయా గోబెల్స్ కెసిఆర్

## అబద్దాల ప్రచారంపై మండిపడ్డ సిఎం రేవంత్
## గతేడాది ఓయూ వార్డెన్ లేఖ విడుదల



**హైదరాబాద్,ఏప్రిల్30:** కేసీఆర్‌ను చూస్తే గోబెల్స్ మళ్లీ పుట్టాడనిపిస్తోందని సిఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. వెళ్లి ప్రతి చోట ఉస్మానియా యూనివర్సిటీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నీరు, విద్యుత్ కొరత కారణంగా తెలంగాణలోని యూనివర్సిటీలు మూసివేస్తున్నారన్న ప్రచారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిప్పికొట్టారు. గత రెండు మూడు రోజుల నుంచి జరుగుతున్న ప్రచారంపై ఎక్స్ వేదికగా స్పందించిన రేవంత్ రెడ్డి... గతంలో కూడా వేసవి సెలవులు సమయంలో ఇలాంటి సర్క్యులర్ వచ్చిందని అన్నారు. అదేదో ఇప్పుడే వచ్చినట్టు కొందరు పనిగట్టుకొని ప్రచారం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో రేవంత్ రెడ్డి చేసిన పోస్టులో ఏమన్నారంటే...'మొన్న సూర్యాపేటలో, నిన్న మహబూబ్ నగర్‌లో, ఈ రోజు ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించి తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నాడు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న 2023 మే లో కూడా యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ న్ వేసవి సెలవులకు సంబంధించి, నెల రోజుల పాటు హాస్టళ్లు, మెస్‌లు మూసివేయడం గురించి నోటీసునే జారీ చేశారు. అందులో కూడా విద్యుత్, నీటి కొరతల గురించి ప్రస్తావించారు. కాంగ్రెస్ వచ్చాకే యూనివర్సిటీ మూసేస్తున్నట్టు దిక్కుమాలిన దివాళా కోరు ప్రచారం చేయడం కేసీఆర్ దిగజారుడుతనానికి పరాకాష్టఅని రేవంత్ విమర్శలు చేశారు.

# లోక్‌సభ ఎన్నికల్లో 400 కు పైగా సీట్ల లక్ష్యం

ద్వారా యూపీ ప్రజలు లబ్ది పొందుతున్నారని రాజ్‌నాథ్ చెప్పారు. కుల, మత ప్రసక్తి లేకుండా ఎలాంటి వివక్షకు తావులేని విధంగా తాము పనిచేస్తున్నామని , ప్రజలు కూడా దీనిని అర్థం చేసుకున్నారని అన్నారు. విపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో కూడా ఎలాంటి పసలేదని తాము అమేథీ, రాయబరేలి లో కూడా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. దక్షిణాదిలోనూ బీజేపీ మంచి ఫలితాలను సాధిస్తుందని రాజ్‌నాథ్ అభిప్రాయపడ్డారు. ప్రధాన మంత్రి ప్రజాదరణకు తిరుగులేదని, దక్షిణాదిలోనూ బీజేపీ సీట్లు కచ్చితంగా పెరుగుతాయని చెప్పారు. కేరళ, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణలో తాను పర్యటించానని, ఆయా చోట్ల వాతావరణం బీజేపీకి అనుకూలంగా ఉందని తెలిపారు. భారత సామాజిక వ్యవస్థలో రిజర్వేషన్లు అంతర్భాగమని, అవి యథాతథంగా కొనసాగుతాయని పేర్కొన్నారు. రాజ్‌పుత్ ఓటర్లతో బీజేపీ పటిష్ఠ బంధం కలిగి ఉందనే విషయం అందరికీ తెలిసిందేనని చెప్పారు. రిజర్వేషన్లు ఉన్నాయి. అలాగే ఉంటాయి అని స్పష్టం చేశారు.

ఖాండ్వా: కాంగ్రెస్‌ను 'మునిగిపోతున్న నౌక'తో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పోల్చారు. నౌకకు అడుగున చిల్లు పడిందని, అది మునిగిపోకుండా ప్రపంచంలోని ఏ శక్తీ కాపాడలేదని జోస్యం చెప్పారు. మధ్యప్రదేశ్ లోని ఖాండ్వా, బద్వానీ జిల్లాల్లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గాంధీ కుటుంబంపై రాజ్‌నాథ్ సింగ్ విమర్శలు గుప్పిస్తూ, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ప్రజాస్వామ్యం ఏర్పడినందున కాంగ్రెస్‌ను రద్దు చేయాలని మహాత్మాగాంధీ చెప్పారని, అయితే ఆయన అభ్యర్థనను కాంగ్రెస్ పెడచెవిన పెట్టిందని అన్నారు. మహాత్మాగాంధీ ఏదైతే చెప్పారో దానిని పరిపూర్ణం చేసేందుకు దేశ ప్రజలు ఇప్పుడు స్థిరనిశ్చయంతో ఉన్నారని, కచ్చితంగా దేశంలో కాంగ్రెస్ అనేది లేకుండా చేస్తారని అన్నారు.జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ వంటి నేతలంతా పేదరికాన్ని నిర్మూలిస్తామని చెప్పిన వాళ్లేనని, అయితే ఆ పని చేయడంలో వాళ్లు విఫలమయ్యారని రాజ్‌నాథ్ అన్నారు. మోదీ ప్రభుత్వం పదేళ్లలో సమర్ధవంతంగా 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చారని తెలిపారు సూరత్, ఇండోర్ అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిదంటూ విపక్షం ఆరోపిస్తోందని, కాంగ్రెస్ అభ్యర్థులు గతంలో ఏకక్రీగవంగా 20 సార్లు గెలిచారని గుర్తుచేశారు. సూరత్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఏకగ్రీవంగా గెలిచారని, ఇండోర్ కాంగ్రెస్ అభ్యర్థి పార్టీకి రాజీనామా చేసి బీజేపీకి మద్దతిచ్చారని తెలిపారు. బీజేపీ పట్ల ప్రజలకున్న ప్రేమ అటువంటిదని చెప్పారు. కాంగ్రెస్ మాత్రం బీజేపీతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అటోందని, గతంలో కాంగ్రెస్ అభ్యర్థులు ఏకగ్రీవంగా 20 సార్లు నెగ్గినప్పుడు ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడిందా? అని రాజ్‌నాథ్ ప్రశ్నించారు. కాగా, మధ్యప్రదేశ్‌లో నాలుగు విడతలుగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. మొదటి రెండు దశలు ఏప్రిల్ 19, 26 తేదీల్లో జరిగాయి. మధ్యప్రదేశ్‌లో 29 లోక్‌సభ స్థానాలు ఉండగా, 2019లో బీజేపీ 28 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ ఒక సీటు దక్కిచుకుంది.

# అమిత్ షాను ఆవరించిన కెసిఆర్ ఆత్మ


పక్షాన నిలబడితే గుజరాత్ పెత్తందారులు, ఢిల్లీ సుల్తాన్ లు కేసు పెట్టారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కార్యకర్తలు అండగా నిలబడితే ఢిల్లీ అయినా గుజరాత్ అయినా భయపడే ప్రసక్తే లేదని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర సంస్థలు అయిన ఈడీ, ఇన్కమ్ టాక్స్ లతో దాడులు చేయిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ పౌరుషం ఎవరి ముందు తల వంచేలా చేయబోదని అమిత్ షాను ఉద్దేశించి అన్నారు. ఢిల్లీ పోలీసులే కాదు, సరిహద్దుల సైన్యాన్ని దింపినా తెలంగాణకు ఎట్లా వస్తారో చూస్తానని రేవంత్ రెడ్డి సవాలు విసిరారు. నిజాం విముక్తి నుంచి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రానికి పట్టిన చీడ పీడ అయిన కేసీఆర్ ను వదిలించుకున్నామన్నారు. ఓటర్లు చంద్రశేఖర్ రావు లాంటి పాము తోక, నడుముపై తొక్కారని.. అందుకే చిన్నగా పడగలేస్తుందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. దేశంలో జరగబోయే ఎన్నికలు ఫైల్స్ అని.. కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని అన్నారు. నామా నాగేశ్వరరావుకు మద్దతుగా కేసీఆర్ చేసిన ఎన్నికల ప్రచారంలో చేసిన వ్యాఖ్యలపైనా రేవంత్ రెడ్డి స్పందించారు. కేంద్రంలో హంగ్ వస్తుందని నామా నాగేశ్వరరావు మంత్రి అవుతారంటే దాని అర్థం ఏమిటని అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ వేరు వేరు కాదని రేవంత్ రెడ్డి అన్నారు. రెండు పార్టీల ఆలోచనలు, ఎన్నికల విధానం ఒక్కటేనని అన్నారు. ఆరూరి రమేష్ ను బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి పంపారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీజేపీని గెలిపించడానికి బీఆర్ఎస్ కుట్ర చేస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలారా మీ ఆత్మ గౌరవాన్ని బీజేపీకి కేసీఆర్ తాకట్టు పెట్టారని అన్నారు. కేసీఆర్ మాటలతో బీజేపీ బీఆర్ఎస్ పొత్తు స్పష్టమైపోయిందని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ ఎన్నికల ముందు చంద్రబాబుతో పొత్తు పెట్టుకుందని.. ఎన్నికల తర్వాత కేసీఆర్ తో పొత్తు పెట్టుకోబోతుందని రేవంత్ రెడ్డి అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఏకమై బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ బస్సు యాత్ర తిక్కలోడు తిరునాళ్లకు పోయినట్టే ఉందని అటు ఇటు ఎక్కుడు దిగుడే సరిపోతుందని రేవంత్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను రెండు లక్షల మెజార్టీతో గెలిపించాలని రేవంత్ రెడ్డి పిలుపు ఇచ్చారు. అంబేద్కర్ సిద్దాంతాలను అవలంబిస్తూ కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు ఇచ్చింది కాబట్టే అనేక మంది దళిత, గిరిజనులు ప్రజాప్రతినిధులు అయ్యారని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ నేతలు రిజర్వేషన్లు రద్దు చేస్తామని.. మాకు 400 సీట్లు ఇవ్వాలని కోరుతున్నారని రేవంత్ రెడ్డి అన్నారు.

# కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ

### - రాజకీయ లబ్ధి కోసం దుష్ప్రచారలకు తెగింపు - ఫేక్ వీడియోపై తీవ్రంగా స్పందించిన అమిత్ షా

### - రిజర్వేషన్ల బలోపేతం బిజెపికే సాధ్యం అని వెల్లడి - మతపరమైన రిజర్వేషన్లను అంగీకరించబోమని స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,ఏప్రిల్30:** రిజర్వేషన్ల రద్దుపై కాంగ్రెస్ రాజకీయ లబ్ధి కోసం దుష్ప్రచారలకు తెగించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. దిగజారుడు రాజకీయాలకు ఇది పరాకాష్ఠగా చెప్పుకొచ్చారు. అమిత్ షా చెప్పినట్లు ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. తాజాగా అమిత్ షా దీనిపై స్పందిస్తూ.. కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆ పార్టీ అసహనంతోనే ఫేక్ వీడియోలు తయారు చేస్తోందని మండిపడ్డారు. తమ మాటలు వక్రీకరించి దుష్ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. అయితే మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇచ్చేందుకు భాజపా వ్యతిరేకమని మరోసారి స్పష్టం చేశారు. '400 సీట్లు దక్కించుకున్న తర్వాత భాజపా రిజర్వేషన్లను రద్దుచేస్తుందంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోంది. ఆ మాటలన్నీ నిరాధారమైనవి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లకు మా పార్టీ మద్దతు ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేసారు. నాతోపాటు మా పార్టీకి చెందిన ఇతర నేతల నకిలీ వీడియోలను ప్రచారం చేసే స్థాయికి వారి అసహనం పెరిగిపోయింది. ముఖ్యమంత్రులు, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఇతరులు ఈ ఫేక్ వీడియోను వ్యాప్తి చేశారు. ప్రస్తుతం ఆ పార్టీకి చెందిన ఒక ప్రముఖనేత క్రిమినల్ నేరాన్ని ఎదుర్కొంటున్నారు. ఇవన్నీ వారి అసంతృప్తిని వెల్లడి చేస్తున్నాయి. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి రాజకీయాలను మరింత దిగజార్చేపనిలో ఉన్నారు. ఈ తరహా దృశ్యాలను ప్రచారం చేసి, ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేయడం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. ఏ ప్రధాన పార్టీ కూడా ఇలాంటి చర్యలకు



పాల్పడకూడదు‘ అని అమిత్ షా అన్నారు. తప్పుడు ప్రచారంతో కాంగ్రెస్ ప్రజల్లో అయోమయం సృష్టించే ప్రయత్నం చేస్తోందన్నారు. ఫేక్ వీడియోలతో కావాలనే తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. ఎప్పుడైనా..ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రక్షించేది బీజేపీ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లకు మద్దతిచ్చేది కూడా బీజేపీనే అని చెప్పారు. ఇదే విషయాన్ని తాను గతంలో ప్రధాని నరేంద్ర మోదీకి కూడా చెప్పినట్లుగా అమిత్ షా గుర్తుచేశారు. గౌహతిలో విలేకరుల సమావేశంలో అమిత్ షా ఈ కామెంట్స్ చేశారు. 2023లో హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడిన వీడియోను ఎడిట్ చేసిన వీడియో సోషల్ మీడియాలో షేర్ చేయగా అది వైరల్ గా మారింది. అందులో అమిత్ షా.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని మాట్లాడినట్లుగా ఉంది. దీంతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు దాటితే రిజర్వేషన్లను రద్దు చేసేందుకు బీజేపీ సిద్ధమవుతోందంటూ పలువురు కాంగ్రెస్ నాయకులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫేక్ వీడియోను కేంద్ర హోంశాఖ సీరియస్ గా తీసుకుంది. హైదరాబాద్ తో పాటుగా పలు ప్రాంతాల్లో కేసులు నమోదయ్యాయి.

కర్ణాటకలో తమ మిత్రపక్షం జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించినవిగా చెప్తున్న అభ్యంతరకర వీడియోలపై స్పందించారు. 'దేశంలో మేం మాతృ శక్తికి అండగా నిలుస్తామన్నది స్పష్టం. అక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు. అది ఆ రాష్ట్ర శాంతిభద్రతల అంశం. మేం విచారణకు అనుకూలంగా ఉన్నాం. ఆ ఘటనపై చర్యలు తీసుకుంటామని జేడీఎస్ కూడా ఇప్పటికే ప్రకటించింది‘ అని తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని నియోజకవర్గాలైన అమేఠీ, రాయబరేలీలో రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ పోటీ గురించి అడగ్గా..'వారు బరిలో ఉంటారా? లేదా? అనేది తెలీదు. అయితే వారిలో గందరగోళం చూస్తుంటే.. ఆత్మవిశ్వాసం లేనట్లు కనిపిస్తోంది. ఆ పార్టీ అగ్రనేతలు సొంత సీట్లను వదిలిపారిపోయిన పరిస్థితి ఉందని తెలిపారు.

# కర్నాటకలో జెడిఎస్ సంచలన నిర్ణయం

### - లైగింక ఆరోపణలపై రేవణ్ణ సస్పెన్షన్

### - సిట్ విచారణను స్వాగతించిన కుమారస్వామి - నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్

**బెంగళూరు,ఏప్రిల్30:** హసన్ సిటింగ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలు కన్నడ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. అదే సమయంలో జేడీఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం ప్రజ్వల్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఈ మేరకు పార్టీ కోర్ కమిటీ నిర్ణయం తీసుకుంది.ఇదిలా ఉంటే..ఈ పరిణామానికి ముందు ప్రజ్వల్ బాబాయ్, మాజీ ముఖ్యమంత్రి హెచ్.డి. కుమారస్వామి మీడియాతో మాట్లాడారు. ఈ వివాదం వెనక కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హస్తం ఉందని ఆరోపించారు. వెంటనే ఆయన్ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. 'ఆ వీడియోల్లో ప్రజ్వల్ ముఖం కనిపిస్తోందా.. అవి అతడివేనన్న ఆధారం ఏంటి.. అయినా సరే నైతికత ఆధారంగా చర్యలు ఉంటాయి‘ అని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంపై సిట్ దర్యాప్తు చేస్తోందన్న మాజీ సీఎం.. వీడియో క్లిప్పులు ఉన్న పెన్‌డ్రైవ్‌లు ఎక్కడి నుంచి వచ్చాయి ఎవరు పంపిణీ చేశారనే విషయాలపైనా దర్యాప్తు సాగాలన్నారు. 'అసలు ఈ వీడియోల వెనక ఉన్నది ఎవరు? వారు స్త్రీల పరిరక్షకులా అలాగే తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు‘ అని అన్నారు. ప్రజ్వల్‌పై అభియోగాలు వాస్తవమని తేలితే చట్టప్రకారం శిక్ష తప్పదని గతంలో వెల్లడించారు. కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను ప్రస్తావించిన ఆయన.. భాజపాకు, ప్రధాని మోదీకి ఈ కేసుతో సంబంధం ఏంటని ప్రశ్నించారు. ఇక దేవేగౌడకు, తనకూ ఈ కేసుతో ఎటువంటి సంబంధం లేదన్నారు. అయితే మహిళలతో అసభ్యకర వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో ఈ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా ప్రజ్వల్‌కు పార్టీ షోకాజ్ నోటీసు కూడా జారీ చేసింది. 'ప్రజ్వల్ రేవణ్ణపై సిట్ దర్యాప్తును స్వాగతిస్తున్నాం. సిట్ విచారణ పూర్తయ్యే వరకు పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని మా పార్టీ జాతీయ అధ్యక్షుడికి సిఫార్సు చేస్తూ నిర్ణయం తీసుకున్నాం' అని జేడీ(ఎస్) కోర్ కమిటీ అధ్యక్షుడు జీటీ దేవెగౌడ తెలిపారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు తమ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకమని పార్టీ పార్టీ అధినేత హెచ్‌డి కుమారస్వామి అన్నారు. ప్రస్తుతానికి ప్రజ్వల్ రేవణ్ణను సస్పెండ్ చేశామని. సిట్ విచారణ పూర్తయిన తర్వాత నిందితుడు అని తేలితే.. పార్టీ నుంచి శాశ్వతంగా తొలగిస్తామని ప్రకటించారు. మరోవైపు తన కొడుకు ప్రజ్వల్ రేవణ్ణతో పాటు తనపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణల వెనుక రాజకీయ దురుద్దేశాలు ఉన్నాయని జేడీఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హెచ్ డీ రేవణ్ణ అన్నారు. తమపై వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అభియోగాలు రుజువైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చని చెప్పారు.

రేవణ్ణతో పాటు ఆయన తనయుడు ప్రజ్వల్ రేవణ్ణ వందలాది మంది మహిళలను లైంగికంగా వేధించినట్టు అనేక వీడియోలు బయటికొచ్చాయి. దీనిపై రేవణ్ణ విలేకర్లతో మాట్లాడారు. 'చట్టపరంగా దీనిని ఎదుర్కొంటాం. ఆ వీడియోలన్ని నాలుగైదేండ్ల క్రితం నాటివి. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా వాటిని బయట పెట్టారు. చట్టప్రకారం వారిని చర్యలు తీసుకోనివ్వండి‘అని పేర్కొన్నారు.

# ఇవి న్యాయానికి, నేరానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు

### - మేలు చేసినందుకే పొన్నవోలుకు పదవి నజరానా

### - మోడీ చేతిలో జగన్ రిమోట్ కంట్రోల్ - ప్రచారంలో వైఎస్ షర్మిల ఘాటు విమర్శలు



**కాకినాడ,ఏప్రిల్30** ఇవి న్యాయానికి, నేరానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిడ్డ ఓడిందంటే.. నేరం గెలిచిందని అర్థమని పేర్కొన్నారు. రావులపాలెంలో ఆమె మీడియాతో మాట్లాడారు. 'ధర్మానికి, డబ్బుకు మధ్య జరుగుతున్న ఎన్నికలివి. రాజశేఖర్‌రెడ్డి పేరును సీబీఐ ఛార్జిషీట్‌లో చేర్చింది కాంగ్రెస్సేనని ఆరోపిస్తున్నారు. ఆయన పేరు ఎఫ్ఐఆర్‌లో కూడా లేకపోతే ఏఏజీ సుధాకర్‌రెడ్డి చేర్పించారు. మూడు కోర్టుల్లో పిటిషన్లు వేయించారు. సుధాకర్‌రెడ్డి పిటిషన్ల మేరకే వైఎస్ఆర్ పేరును సీబీఐ ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. ఆ కేసుల నుంచి జగన్ బయటపడాలంటే ఆయన పేరును ఛార్జిషీట్‌లో చేర్చాలనేది వారి ఉద్దేశం. కుమారుడై ఉండి కూడా తండ్రి పేరును చేర్పించారు. ఇలా ఎవరైనా చేస్తారా?ఎంత దుర్మార్గమిది. సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆరు రోజుల్లోనే పొన్నవోలుకు ఏఏజీ పదవిని జగన్ కట్టబెట్టారు. తండ్రి పేరు ఛార్జిషీట్‌లో చేర్పించిన దుర్మార్గం గురించి ఆంధ్రా ప్రజలు ఆలోచించాలి. గత ఐదేళ్లుగా.. జగన్ రిమోట్ కంట్రోల్ ప్రధాని మోదీ చేతిలో ఉందని షర్మిల మండిపడ్డారు. ఇకపోతే ఎన్నికల ప్రచారంలో ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల బిజీగా ఉన్నారు. తన సోదరుడు, ఏపీ సీఎం జగన్‌పై మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. జగన్‌కు చెల్లి అనే ప్రేమ ఉంటే, మీ బాధ నిజమే అయితే అవినాష్ రెడ్డి చేత నామినేషన్ విత్ డ్రా చేయించాలని కోరారు. నేను ఓడిపొతాననే బాధ సీఎం జగన్‌కు ఉంటే అవినాష్‌ను ఎన్నిక నుంచి తప్పించాలని సవాల్ విసిరారు. చిన్నమ్మ లేఖ రాసినట్టు అవినాష్ రెడ్డిని ఎందుకు పోటీ నుంచి తప్పించడం లేదని షర్మిల అడిగారు. 'ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివేకానందరెడ్డి ఓడిపోతే మీరు ఎంత బాధపడ్డారు ? ఆ ఎన్నికల్లో వివేకాను ఓడించింది అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి కాదా ? అలాంటి వారికి టికెట్ ఇచ్చారు. నేను ఓడిపోతాననే నమ్మకం మీకు ఉంటే ఎందుకు భయం ? భయం లేకుంటే కుటుంబాన్ని మొత్తం ఎందుకు దించారు ? ఇంతమంది ఎందుకు ప్రచారం చేస్తున్నారు ? వైఎస్ఆర్ బిడ్డ, మీ చెల్లి అని చూడకుండా... నా గురించి... నా పుట్టుక గురించి.. నా పేరు గురించి ... ఎందుకు సోషల్ మీడియా లో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు ? జగన్‌కి ఓటమి భయం పట్టుకుంది. అందుకే ఈ చర్యలు చేస్తున్నారు. వైఎస్ఆర్ బిడ్డ ఎందుకు పోటీ చేస్తుందో జగన్‌కి అర్థం అయ్యేలా చెప్తున్నా. అవినాష్ రెడ్డికి మళ్ళీ టికెట్ ఇవ్వడంతో పోటీలోకి దిగా. చిన్నాన్నను చంపించిన హంతకుడికే టిక్కెట్ ఇచ్చారు కాబట్టే పోటీలోకి దిగా. ఇతర ఏ వ్యక్తికి టిక్కెట్ ఇచ్చినా నేను పోటీ చేయకుండా ఉండే దాన్ని. చిన్నాన్నను దారుణంగా హత్య చేశారు. సీబీఐ దర్యాప్తు కావాలి అని జగన్ అడిగారు. అధికారంలో వచ్చాక సీబీఐ విచారణ వద్దన్నారు. ఎందుకు విచారణ వద్దన్నారో జగన్ కడప ప్రజలకు సమాధానం చెప్పాలి. కడప లోక్ సభ పోలింగ్ ధర్మానికి, డబ్బుకి జరుగుతున్న ఎన్నికలు అని' షర్మిల స్పష్టం చేశారు. ఎన్నికలో వైసీపీ ఓడిపోతే నేరం గెలిచిందని అర్థం. అన్నారు. అదానికి పోర్టులు కట్టబెడుతుంది జగన్. వైఎస్ఆర్ మరణంలో రిలయన్స్ హస్తం ఉందని చర్చ జరిగినా ... అంబానీ చెప్పిన వాళ్లకు ఎంపీ పదవి. మణిపూర్ అల్లర్లు జరిగితే మాట్లాడకుండా రిమోట్ నొక్కితే సైలెంట్‌గా ఉంది జగన్ కదా..? మోదీ చేతిలో జగన్ రిమోట్ కంట్రోల్ అని' షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# వైసిపిలో ఓటమి భయం

**నంద్యాల,ఏప్రిల్30:** వైసీపీకి ఓటమి భయం పట్టుకుందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం ఆళ్లూరులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో టీడీపీ అధినేత మాట్లాడుతూ... సైకోగాళ్ల కుట్రలు ఉగ్రవాదుల కంటే మించిపోయాయని విమర్శించారు. టీడీపీ - జనసేన - బీజేపీ పొత్త పెట్టుకున్నాయని ఎన్నికల్లో జనసే నను డామేజ్ చేసేలా 54 నియోజకవర్గాల్లో గ్లాస్ ప్లంబర్ గుర్తు స్వతంత్ర అభ్యర్థులకు వచ్చేలా వైసీపీ కుట్రలు చేసిందని ఆరోపించారు. వైసీపీ వాళ్లు వివిధ వేషాల్లో వచ్చి కన్ఫ్యూజ్ చేస్తారని.. వారి మాటల్ని నమ్మవద్దని కోరారు. మారీచుడు ఏ రూపంలో వచ్చినా ఎదుర్కొనే సత్తా ఉందని... వైసీపీ కుట్రలను సాగనివ్వమని స్పష్టం చేశారు. మాండ్ర శివానందరెడ్డికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిని, నందికొట్కూరు ఎమ్మెల్యే అభ్యర్థి జయసూర్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మళ్లీ నందికొట్కూరు వస్తానని... విజయోత్సవాలు జరుపుకుందామని అధినేత చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## మత్తు ఇంజెక్షన్లు తరలిస్తున్న దంపతుల అరెస్ట్

**విశాఖపట్టణం,ఏప్రిల్30:**ఎంవీపీ పోలీసు స్టేషన్ పరిధిలో భారీగా మత్తు ఇంజెక్షన్లను టాస్క్‌ఫోర్స్ సిబ్బంది గుర్తించి సీజ్ చేసిన ఘటన మంగళవారం జరిగింది. ఒడిశా కొరపుట్ నుండి మత్తు ఇంజక్షన్లను తరలిస్తున్నట్లు ముందస్తుగా అందిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది అప్రమత్తమయ్యారు. వాహనాల తనిఖీలు చేపట్టారు. మద్దిలపాలెం బస్సు డిపోలో ఇద్దరు భార్యాభర్తలను అరెస్టు చేశారు. వారివద్ద 580 మత్తు ఇంజక్షన్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఎంవిపి పోలీసులకు అప్పగించారు. మత్తు ముఠా బాగోతం గుట్టు రట్టయిందని పోలీసులు తెలిపారు.

## రాష్ట్రంపై నిప్పులు కక్కుతున్న భానుడు

### ఎండలకు తోడు ఉక్కపోతలు

**హైదరాబాద్,ఏప్రిల్30:** రాష్ట్రం నిప్పుల కొలిమిని తలపిస్తున్నది. భానుడు నిప్పులు కక్కుతున్నాడు.మండే ఎండలకు తోడు ఉక్కపోతకు ప్రజలు ఉకిరిబికిరి అవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కన్నా దాదాపు ఐదు డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కొద్ది రోజులుగా ప్రమాద హెచ్చరిక స్థాయి 45 డిగ్రీల మారును దాటి ఎండలు మండుతున్నాయి. ఏడు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలంలో రాష్ట్రంలోనే అత్యధికంగా 45.4 డిగ్రీలు నమోదైనట్టు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఈ జిల్లాలోని మాటూరు, తిమ్మాపురంలో 45.1 డిగ్రీలు, నిడమనూరు, కామారెడ్డిగూడెంలో 44.8, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా అశ్వాపురంలో 45.3 , ములుగు జిల్లా మంగపేటలో 45.3, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లేగొరి మండలం రాగొంలో 45.2, ఖమ్మం జిల్లా చింతకానిలో 45.1, వనపర్తి జిల్లా పాన్గల్‌లో 45.1, జగిత్యాల జిల్లా వెల్గటూరులో 45 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలర్ట్‌ను జారీ చేసిం ది. మహబూబాబాద్, నిజామాబాద్ సహా పలు జిల్లాల్లో 44.9 డిగ్రీల ఎండ తీవ్రత కొనసాగింది. ఖమ్మం, ములుగు జిల్లాల్లో వడగాలులు వీచినట్టు అధికారులు తెలిపారు. మంగళవారం కూడా ఉష్ణోగ్రతల తీవ్రత కొనసాగుతుందని హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది.దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు తెలంగాణలో నమోదవుతున్నాయి. సోమవారం ఏడు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలు, మరో 26 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నిరుడు ఏప్రిల్‌తో పోలిస్తే 4.5 డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణ శాఖ తెలిపింది. గత ఏప్రిల్ 29న రాష్ట్ర సగటు అత్యధిక ఉష్ణోగ్రత 40.9 డిగ్రీలుగా రికార్డయింది. నిరుడు 11 జిల్లాల్లో 35 డిగ్రీలలోపు, 22 జిల్లాల్లో 35 నుంచి 40 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరికొంత పెరిగే అవకాశం ఉంటుందని, వృద్ధులు, పిల్లలు, వీధి వ్యాపారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## గాజు గుర్తుపై హైకోర్టుకు జనసేన

### ఫ్రీ సింబల్ నుంచి తొలగించాలని పిటిషన్

**అమరావతి,ఏప్రిల్30:** స్వతంత్ర అభ్యర్థులకు గాజు గ్లాసు గుర్తు కేటాయిస్తూ ఈసీ తీసుకున్న నిర్ణయంపై హైకోర్టులో జనసేన పిటిషన్ వేసింది. తమకు కేటాయించిన గాజు గ్లాసును ఇతర అభ్యర్థులకు కేటాయించొద్దంటూ ఆ పార్టీ జనరల్ సెక్రటరీ ఈ పిటిషన్‌లో కోరారు. ఈ గుర్తును ఫ్రీ సింబల్ నుంచి తొలగించాలని ఈసీకి వినతి పత్రం ఇచ్చామని ఆ పార్టీ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. రెండోసారి కూడా వినతిపత్రం ఇచ్చినా ఇప్పటివరకూ నిర్ణయం తీసుకోలేదన్నారు. తెదేపా, భాజపాతో జనసేన పొత్తులో ఉన్న కారణంగా.. ఈ గుర్తును స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించటం వల్ల కూటమికి నష్టం వస్తుందన్నారు. మరోవైపు జనసేన ఇచ్చిన అభ్యర్థనపై 24 గంటల్లో ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంటుందని ఈసీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీన్ని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఈ వ్యాజ్యంలో తెదేపా సైతం వాదనలు వినిపించేందుకు అనుబంధ పిటిషన్ వేసింది. జనసేన పోటీలో లేని పలు శాసనసభ, లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల సంఘం 'గాజు గ్లాసు' గుర్తు కేటాయించింది. తెదేపా, భాజపాతో పొత్తుల్లో భాగంగా జనసేన 21 శాసనసభ, 2 లోక్‌సభ స్థానాల్లో పోటీచేస్తోంది. ఆ పార్టీ బరిలో లేని నియోజకవర్గాల్లో గాజు గ్లాసు గుర్తును ఎన్నికల సంఘం ఫ్రీ సింబల్స్ జాబితాలో పెట్టి, స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించింది. ఎన్డీయే కూటమి ఓటర్లలో గందరగోళం సృష్టించి, ఓట్లు చీల్చేందుకు వైకాపాయే ఈ కుట్రకు తెరలేపిందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

కిసాన్ సమ్మాన్ బక్కచిక్కెన్!.. అడ్డమైన కొర్రీలతో ఏటా తగ్గుతున్న లబ్ధిదారుల సంఖ్య రైతుబంధు.. ఈ పేరు వింటే వెంటనే కేసీఆర్ గుర్తొస్తారు. పెట్టుబడి సాయం కింద రైతులకు అందించే సాయం ఐక్యరాజ్యసమితి ప్రశంసలు సైతం అందుకుంది. సమయం రాగానే టంచన్‌గా రైతుల ఖాతాల్లో డబ్బులు జమయ్యేవి. వాటిని పెట్టుబడిగా పెట్టుకుని అన్నదాతలు సంతోషంగా పంటలు సాగుచేసేవారు.

## కిసాన్ సమ్మాన్‌కు తగ్గుతున్న లబ్ధిదారుల సంఖ్య

### రేషన్‌కార్డులో ఒక్కరికి మాత్రమే వర్తింపు

### రూ.10 వేల పెన్షన్ అందుతున్నా అంతే

### ఇన్‌కంట్యాక్స్ రిటర్న్స్ దాఖలు చేసినా మాయం

**జగిత్యాల** రైతుబంధు.. ఈ పేరు వింటే వెంటనే కేసీఆర్ గుర్తొస్తారు. పెట్టుబడి సాయం కింద రైతులకు అందించే సాయం ఐక్యరాజ్యసమితి ప్రశంసలు సైతం అందుకుంది. సమయం రాగానే టంచన్‌గా రైతుల ఖాతాల్లో డబ్బులు జమయ్యేవి. వాటిని పెట్టుబడిగా పెట్టుకుని అన్నదాతలు సంతోషంగా పంటలు సాగుచేసేవారు. కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టి విజయవంతంగా అమలుచేసిన రైతుబంధు పథకాన్ని స్ఫూర్తిగా తీసుకున్న కేంద్రంలోని మోదీ ప్రభుత్వం 2018 డిసెంబర్‌లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో ఓ పథకాన్ని తీసుకొచ్చింది.ఇందులో భాగంగా ఐదెకరాల లోపు భూమి ఉన్న చిన్నసన్నకారు రైతులకు ఏడాదికి 6 వేల రూపాయలను మూడు విడతల్లో అంటే ఏప్రిల్, ఆగస్టు, డిసెంబర్ మాసాల్లో అందిస్తామని ప్రకటించింది. నాడు అట్టహాసంగా ప్రారంభించిన ఈ పథకం ఇప్పుడు చిక్కిశల్యమవుతున్నది. అర్థంపర్థంలేని ఆంక్షలు రుద్దుతూ లబ్ధిదారులను ఒక్కొక్కరుగా తొలగిస్తున్నది. నాడు కేసీఆర్ హయాంలో ఒక్కటంటే ఒక్క నిబంధన కూడా లేకుండా స్వేచ్ఛగా పథకాన్ని అనుభవించిన అన్నదాతలు కిసాన్ సమ్మాన్ విషయంలో మాత్రం ఆంక్షల వలయంలో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు.

### సగానికి సగం తగ్గిన లబ్ధిదారులు

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఆర్థికంగా అండగా నిలుస్తూ రైతుబంధు పేరుతో పంటసాయంగా ఎకరానికి రూ. 5 వేల సాయాన్ని ప్రకటించారు. రైతు సంక్షేమం, పెట్టుబడి సాయం కోసం అమలు చేసిన ఈ పథకంపై ఐక్యరాజ్య సమితి సైతం ప్రశంసలు కురిపించింది. పథకం ప్రారంభించిన తర్వాత ప్రతి ఏటా లబ్ధిదారుల సంఖ్య పెరుగుతూ వచ్చింది తప్పితే తగ్గింది లేదు. అదే సమయంలో కేంద్రం తీసుకొచ్చిన కిసాన్ సమ్మాన్ మాత్రం ఏడాదికేడాది బక్కచిక్కిపోతున్నది. 2019-20 సంవత్సరంలో 8.23 కోట్లు ఉన్న లబ్ధిదారుల సంఖ్య 2023-24లో 7.56 కోట్లకు పడిపోయినట్టు గణాంకాలు చెప్తున్నాయి. ఒక్క జగిత్యాల జిల్లాలోనే లబ్ధిదారుల సంఖ్య వేలల్లో పడిపోయింది. డిసెంబర్ 2018లో ఈ పథకం ప్రారంభం కాగా, జిల్లాలో 1,44,545 మంది రైతులకు రూ.28.91 కోట్ల పంటసాయం అందింది. నిరుడు ఆగస్టులో 15వ క్వార్టర్ నాటికి లబ్ధిదారులకు అందిన సాయం రూ. 14.23 కోట్లకు పడిపోయింది.అంటే ఈ మధ్యకాలంలో ఏకంగా 51 శాతం మంది లబ్ధిదారులను అంటే 73,405 మంది రైతులను వివిధ కారణలను సాకుగా చూపి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పరిధి నుంచి తొలగించారు.

### పెరుగుతూ పోయిన రైతుబంధు సాయం

కేంద్ర సర్కార్ ఇచ్చే పంట సాయం రోజురోజుకూ చిక్కి శల్యమైతే, రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతుబంధు సాయం మాత్రం అంతకంతకూ పెరుగుతూ వచ్చింది.

# ప్రచారంలో..అందరూ జాదూగాళ్లే !

సిద్ధాంతాలు పక్కకు పోయాయి. సమస్యల ప్రస్తావన లేదు. ఎదుటివారిని బురిడీ కొట్టించడం..బురదజల్లడం, ఓట్లను లాగడం వంటి విద్యల్లో రాజకీయ నేతలు ఆరితేరారు. రాజకీయం లాభసాటి వ్యాపారంగా మారడంతో అబద్దాలు ప్రచారం చేయడం..ఫేక్ వీడియోలు విడుదల చేయడం ఎన్నికల్లో సర్వసాధారణం అయ్యింది. ఓ మూడు నెలలు కష్టపడితే ఐదేళ్లు అధికారం వెలగబెట్టవచ్చు. ప్రజలను నిత్యం మోసం చేస్తూ ఉండవచ్చు. అందినకాడికి దోచుకోవచ్చు. ఇందుకు ఎవరూ అతీతులు కారు. అంతా ఒకే తాను ముక్కలు. ఇందులో ఒకరికి ఒకరు పోటీ పడుతున్న తీరు భారత ప్రజాస్వామ్యంలో వేళ్లూనుకుపోయింది. ప్రజలు పేదలుగా ఉండిపోవాలి. అడుక్కుతినే స్థితి నుంచి దాటి రావద్దు. ఉచిత బియ్యం, పెన్షన్లు, ఇళ్ల పందేరం, డబ్బుల పందేరం వంటివి చూపి ఓట్లు కొల్లగొట్టడం అలవాటు చేసుకున్నారు. దేశంలో కీలకమైన సమస్యలను పరిష్కరించే సత్తా నేతల్లో కానరావడం లేదు. సాగు,తాగునీటి సమస్యలను పరిష్కరించే ఉపాయాలు నేతల్లో లేవు. వ్యవసాయాన్ని ఎలా ముందుకు తీసుకుని వెళ్లవచ్చో..అన్న లోచనలు అస్సలు లేవు. పన్నులు పెంచడం, పందేరం చేయడంలో నేతలు పోటీ పడుతున్నారు. దీనికోసం మనమంతా ఓట్లు వేస్తున్నామని గుర్తించడం లేదు. ఎన్నికలలో ప్రజలను నమ్మించేందుకు అన్ని పార్టీలు కూడా మితిమీరిన వాగ్దానాలు చేయటం చూస్తున్నాం. అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు. పరస్పర ఆరోపణలు చేసుకోవటం హద్దులు దాటింది. కొత్తగా వీడియోలు మార్ఫింగ్ చేయడం..చెప్పని డైలాగులు చొప్పించడం వంటివి కూడా చేస్తూ ఎదుటి వారిని ప్రజల్లో బద్నాం చేయడంలో నిష్ణాతులు అవుతున్నారు. ఈసారి చూస్తున్నంతగా అబద్దాలు, పరస్పర దూషణలు గతంలో ఎన్నడూ లేవు. తిట్టుకోవడంలో ఒకరిని మించి ఒకరు పోటీ పడుతున్నారు. సభ్య సమాజం ఒకటి ఉందన్న విషయం మరిచిపోయారు. సోషల్ మీడియా ముఖ్యంగా టీవీలు, యూట్యూబుల్లో ఈ పైత్యం పెరిగింది. రాజకీయ పార్టీల మధ్య పోటీ అన్నది పోయి..వ్యక్తుల మధ్య దూషణల పోటీలాగా ఎన్నికల ప్రచారం సాగుతోంది. మేనిఫెస్టోలను ప్రకటించినపుడు అలవిగాని హామీలు అన్నీ ఇందులో చోటు చేసుకుంటున్నాయి. కలిపి నోట్లో ముద్ద పెట్టడమే తరువాయి అన్నచందంగా హాల జాబితా తయారయ్యింది. ఇక విషయం ఏదైనా ప్రజల వద్దకు వెళ్లి విషప్రచారాలు చేసుకోవడంలో నైపుణ్యాలు ప్రదర్శిస్తున్నారు. అబద్దాలు, ఆరోపణలు, చివరకు ఎన్నడూ లేని విధంగా వ్యక్తిగత దూషణలు పెరుగుతున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థ ఎంతగా పతనం అయ్యిందో తాజా ఎన్నికల ప్రచారం చూస్తే తెలుస్తుంది. తమ పాలనా కాలంలో చేసిన మంచిపట్ల ప్రజలకు విశ్వాసం కల్పించలేక పోతున్నారు. అందుకు కారణం.. సమస్యలను పరిష్కరించే సత్తా ప్రదర్శించలేక పోవడమే. అయినప్పటికీ అధికారం కోసం నానా గడ్డీ కరుస్తున్నారు. ప్రజలను మరోమారు వంచించాలంటే అబద్దాలే అవసరం అని గుర్తిస్తున్నారు. అబద్దాలతో, ప్రత్యర్థులపైన ఆరోపణలతో ఏదో ఒక విధంగా మెప్పించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి.

తమ వైఫల్యాలను, బలహీనతలను ప్రజల దృష్టిలో మరుగునపడేట్లు చేయడం కోసం ఎదుటి పక్షంపై ఎంతకైనా తెగిస్తున్నారు. బురదజల్లుతున్నారు. ఇలా ప్రజల దృష్టిని పక్క దారి పట్టించేందుకు అవసరమైన టక్కుటమార, గజకర్ణ,గోకర్ణ విద్యలన్నీ ప్రదర్శిస్తున్నారు. అబద్దాలు, ఆరోపణలు, దూషణలతో హంగామా సృష్టించడంలో రాటుదేలారు. ఇలాంటి ప్రచారాలతో వ్యక్తులు స్థాయి, సంస్కృతి, సంస్కారం, నాగరికత, ప్రజాస్వామిక విలువలు పతనమవుతుండటం చూస్తున్నాం. అధికారం ద్వారా సంపదను పోగుచేసుకోవడం లక్ష్యంగా రాజకీయం సాగడం వల్ల అధికారం కోసం ఇలా నానాగడ్డీ కరుస్తున్నారు. మనకు స్వాతంత్రం లభించినప్పటి నుంచి పాలించిన పార్టీలు గాని, తర్వాత ఉనికిలోకి వచ్చిన ప్రాంతీయ పార్టీలు, కులపార్టీలు, వేర్వేరు సిద్దాంతాల పార్టీల గాని క్రమంగా తమ పరిపాలనలో విఫలమవుతూ వచ్చాయి. సిద్ధాంతాలకు దూరమవుతూ వచ్చాయి. ఆర్థిక సంస్కరణలు వ్యక్తులు, నాయకులు, పార్టీలు సంస్థల ప్రాపంచిక దృక్పథాన్ని గణనీయంగా ప్రభావితం చేయసాగింది. అధికారంలో ఉంటే సుఖాలు అనుభవించవచ్చు. అప్పనంగా సంపాదించవచ్చు. అన్న ఏకైక లక్ష్యం కోసం రాజకీయ పార్టీలు ప్రజలను సమిధలుగా చేస్తున్న తీరు ప్రతి ఎన్నికల్లోనూ చూస్తున్నాం. ప్రజలు మంచి అనుకున్న వారిని నమ్మి గద్దెనెక్కించినా వారు కూడా అలాగే తయరావుతున్నారు. తెలంగాణలో ఉద్యమం చ ఏసిన పార్టీనే గద్దెనెక్కిస్తే ఎంతగా భ్రష్టుపట్టించిందో చూశాం. ఎపిలో అయితే బటన్ నొక్కుడే అభివృద్ధి అని కొత్త తరహా రాజకీయం నెరిపారు. ఇలా ఎవరిని నమ్మాలి. కేంద్రంలో మోడీని నమ్మితే ఆదానీ, అంబానీలు రాజ్యమేలుతున్నారు. ప్రజల నడ్డి విరిచేలా పన్నులు వేస్తూ..బతకడం అన్నది భారంగా చేశారు. అంతకు ముందు పదేళ్ల కాంగ్రెస్ పాలనలో అవినీతి ఊడలు విశ్వవ్యాప్తం అయ్యాయి.

అయినా ఇవే పార్టీలు మళ్లీ ప్రజల ముందుకు వస్తున్నాయి.దశాబ్దాలు గడిచిన తర్వాత కూడా నేటికీ ఇదే దుస్థితి కొనసాగుతున్నది. చివరకు వామపక్షాల ఏలుబడిలో వరుసగా 34 సంవత్సరాలు బెంగాల్ ఎలా తయారయ్యిందో చూశాం. అందరూ రాజకీయాధికార సాధన, ధన సంపాదనలనే ఏకైక ధ్యేయంగా మార్చి, అబద్దాలు, ఆరోపణలు దూషణలు చేసుకోవటం కారణంగానే భారత ప్రజాస్వామ్యంలో ప్రజలు ప్రతి ఎన్నికల్లో ఓడిపోతున్నారు. ఈ సువిశాల దేశంలోని అన్ని ప్రాంతాలను, అన్ని వర్గాల ప్రజలను రాజకీయ పార్టీలు బలిపశువులను చేస్తున్నారు. ఎన్నకల ప్రచారాలు శృతిమించటం, గతంలో ఎన్నడూలేని స్థాయిలో ఆరోపణలు, దూషణలు , డబ్బులు వెదజల్లడం వంటి చర్యల కారణంగా మన వ్యవస్థ దెబ్బతింటూనే ఉంది.

# కోవిడ్ వ్యాక్సిన్‌పై మరో దుమారం

## దుష్ప్రభావాలు ఉన్నాయని గుర్తింపు

**న్యూఢిల్లీ,ఏప్రిల్30:** కొవిడ్‌-19 వ్యాక్సిన్‌పై మరోసారి వివాదం ముసురుకుంది. ఇన్నాళ్లు దీనిపై రకరకాల వాదనలు వినిపిస్తున్నప్పటికి అధికారికంగా ఎవరూ సైడ్‌ఎఫెక్ట్స్‌ను ఎత్తి చూపలేదు. ఈ కొవిడ వ్యాక్సిన్‌తో దుష్ప్రభావాలు ఉన్నాయని తొలిసారిగా ఆస్ట్రాజెనెకా ఫార్మాస్యూటికల్‌ దిగ్గజం నోరు విప్పింది. యునైటెడ్‌ కింగ్‌డమ్‌ హైకోర్టు సమర్పించిన డాక్యుమెంట్స్‌లో కీలక అంశాలను వెల్లడించింది ఆస్ట్రాజెనెకా సంస్థ. చాలా అరుదైన సందర్భాల్లో వచ్చే టీటీఎస్‌కి కొవిడ్‌ -19 వ్యాక్సిన్‌ కారణం కావచ్చని పేర్కొంది. టీటీఎస్‌ అంటే థ్రాంబోసిస్‌ విత్‌ థ్రాంబోసైటోపెనియా సింద్రోమ్‌. ఈ వ్యాధి కారణంగా రక్తం గడ్డకట్టడం జరుగుతుందని అదే టైంలో రక్తంలోని ప్లేట్‌లెట్‌ కౌంట్‌ను కూడా తగ్గిస్తుందని తెలిపిందని టెలిగ్రాఫ్‌ పేర్కొంది. కోవిషీల్డ్‌తోపాటు వాక్స్టెవ్రియా వ్యాక్సిన్‌ను ఆస్ట్రాజెనెకా, ఆక్స్‌ఫర్డ్‌ యూనివర్శిటీ కలిసి రూపొందించాయి. ఈ వ్యాక్సిన్‌ అందుబాటులోకి వచ్చిన తర్వాత అనేక ఆరోపణలు వచ్చాయి.



దీని వల్ల రోగులు వేరే వ్యాధుల బారిన పడుతున్నారని చాలా మంది వైద్యులు మొత్తుకున్నారు. కానీ ఆస్ట్రాజెనెకా మాత్రం వాటిని ఖండిస్తూ వచ్చింది. కోర్టుల్లో కూడా చాలా కేసులు ఈ వ్యాక్సిన్‌పై వేశారు. ఇన్నాళ్లకు వాటన్నింటికీ పుల్‌స్టాప్‌ పెడుతూ తాము తయారు చేసిన వ్యాక్సిన్‌ వల్ల సైడ్‌ఎఫెక్ట్‌ ఉన్నట్టు కోర్టుకు తెలిపిందీ ఆస్ట్రాజెనెకా. ఈ వ్యాక్సిన్‌ వల్ల చాలా మంది తీవ్రమైన అస్వస్థతకు గురవుతున్నారని వేర్వేరు వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారని కేసులు రిజిస్టర్‌ అయ్యాయి. కొందరు కోర్టులను కూడా ఆశ్రయించారు. ఈ కంపెనీకి వ్యతిరేకంగా మొదటి కేసును జామీ స్కాట్‌ అనే వ్యక్తి దాఖలు చేశాడు. 44 ఏళ్ల స్కాట్‌ వ్యాక్సిన్‌ తీసుకున్న పది రోజులకే అస్వస్థతకు గురయ్యారు. అప్పుడే అతన్ని ఆసుపత్రిలో చేర్పిస్తే వ్యాక్సిన్‌ వల్ల వచ్చే ఇమ్యూన్‌ థ్రోంబోసైటోపెనియాగా వైద్యులు అనుమానించారు. స్కాట్‌ తాత్కాలికంగా కోలుకున్నా పూర్తిగా ఆరోగ్యవంతుడు కాలేకపోయాడు. ఆయన మెదడు దెబ్బతింది. ఆ వ్యక్తి బతకడం కష్టమని పదే పదే వైద్యులు కుటుంబాని చెపుతూ వచ్చారు. దీనంతటికీ వ్యాక్సినే కారణమని గ్రహించిన స్కాట్‌ ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. ఆయనతోపాటు సుమారు 51 కేసులు నమోదు అయ్యాయి. వీళ్లంతా వంద మిలియన్‌ డాలర్ల నష్టపరిహారం సంస్థ నుంచి కోరుతున్నారు.ఇన్నాళ్లూ ఈ ఆరోపణలు ఖండిస్తూ వచ్చింది ఆస్ట్రాజెనెకా. టీటీఎస్‌ కు కారణం వ్యాక్సిన్‌ అనే వాదనతో తాము ఏకీభవించబోమంటూ వాదిస్తూ వచ్చారు.

ఇన్నాళ్లు తప్పు అన్నది ఇప్పుడు ఒప్పుకుందా సంస్థ. ఫిబ్రవరిలో కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో సంస్థ ఇలా చెప్పుకొచ్చింది. ' ఏజెడ్‌ టీకా వల్ల చాలా అరుదైన సందర్భాల్లో టీటీఎస్‌కి కారమమవుతుందని గ్రహించాం. దీనికి కారణాలు మాత్రం తెలియడం లేదు. బాధితుల తరపున వాదించిన లాయర్లు... వ్యాక్సిన్‌ లోపభూయిష్టంగా ఉందని వాదించారు. ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించడంలో కూడా సంస్థ ప్రయత్నించలేదని మార్కెట్‌లోకి వదిలారంటూ వాదించారు. దీన్ని ఆస్ట్రాజెనెకా సంస్థ లాయర్లు ఖండించారు. ఈ కరోనా వ్యాక్సిన్‌పై తొలి కేసు వేసిన జామిస్కాట్‌ భార్య ది టెలిగ్రాఫ్‌ పత్రికతో మాట్లాడుతూ జామీ పరిస్థితికి ఆస్ట్రాజెనెకా , ఆ సంస్థ తయారు చేసిన వ్యాక్సిన్‌ మాత్రమే కారమణని వాపోయారు. ఈ లోపాన్ని ప్రపంచమంతా గుర్తించిందని తెలిపారు. ఇప్పుడు వాళ్లు అంగీకరించడానికి మూడేళ్ల సమయం పట్టిందని నిజంగా ఇదో పెద్ద పురోగతిగా అభిప్రాయపడ్డారు.

# శ్రామిక శక్తిని క్యాష్ చేసుకుంటున్న పారిశ్రామికవేత్తలు

## ఏటేటా మేడేలు జరుపుకుంటున్నా మారని బతుకులు

**న్యూఢిల్లీ,ఏప్రిల్30:** ఏటేటా కార్మిక దినోత్స వాలు జరుపుకుంటూ,,మేడే ఉత్సవాలు నిర్వహిస్తున్నా కార్మిక రంగం మాత్రం పురోగతి సాధించడం లేదు. కార్మికుల శ్రమశక్తితో ఎదుగుతున్న వారు వారిని పట్టించుకోవడం లేదు. గతం కన్నా మిన్నగా శ్రమదోపిడీ ఇప్పుడు అన్ని రంగాల్లోనూ కానవస్తోంది.యాంత్రికయుగం రాకముందు మనిషి గంటలకొద్దీ పనిచేసేవాడు. అదొక బానిస బతుకు. మనిషి తన విజ్ఞాన పరిశో ధనల మూలంగా యంత్రాలను సృష్టించుకు న్నాడు. యాంత్రిక యుగంలో క్యాపిటలిజం ఏవిధంగా పెరిగిందో అదే స్థాయిలో సామాజి క స్పృహ, చైతన్యం కూడా పెరిగాయి. అందువల్లనే పనిగంటల పోరాటం వచ్చింది. కానీ భారతదేశంలో చికాగో కంటే ముందే, కలకత్తాలో కార్మికులు నిర్ణీత పనిగంటల కోసం హౌరా రైల్వేస్టేషన్‌లో 1862లో సమ్మెచేశారు. అప్పటివరకు ఆ రైల్వే కార్మికులు 10 గంటలు పనిచేసేవారు. అప్పుడే బెంగాల్ పత్రికల్లో పాలకవర్గానికి చెందిన అధికారులు ఎన్ని గంటలు పనిచేస్తారో మేము కూడా అన్ని గంటలే పనిచేస్తామని డిమాండ్ చేశారు. కాగా, అది విస్తృత స్థాయిలో ప్రజా పోరుగా మారలేదు. కాబట్టి ఆ సంఘటన ఉద్యమ స్వరూపాన్ని




అందుకోలేదు. 1923లో మొదటిసారి భారతదేశంలో 'మే డే'ను పాటించడం జరిగింది. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటం మూలంగా అప్పటినుంచే కార్మికవర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. అప్పటినుండి 'మే డే'ను పాటించడం జరుగుతుంది. కానీ అసంఘటిత కార్మికవర్గం అన్ని రంగాల్లో వచ్చింది. 1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదు. ముఖ్యంగా, ఐ.టి.రంగంలో ఎంతోమంది ఆడపిల్లలు, యువకులు పనిచేస్తున్నారు. ఈనాడు మార్కెట్ శక్తులు ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం వుంటే అక్కడ కంపెనీలు పెడుతున్నారు. అమెరికాలో వున్న కంపెనీలు అక్కడ ప్రజాచైతన్యం ఉన్నది కాబట్టి కార్మిక చట్టాలు అమలుకానటువంటి ఇండియాలో కంపెనీలు పెడుతూ వాళ్ళచే 10,12 గంటలు పనిచేయిస్తున్నారు. మాదాపూర్‌లోని హైటెక్ సిటీలో విద్యావంతులైన యువత ఈనాడు శ్రమ దోపిడీకి బలవుతున్నది. రాత్రుళ్లు ఆడపిల్లలను భద్రతలేకుండా ఇళ్ళకు పంపించడం మూలంగా నేరాల సంఖ్య కూడా పెరుగుతున్నది.పెట్టుబడిదారీ వ్యవస్థ వున్నంతవరకు శ్రమదోపిడీ, ఎక్కువ పనిచేయించుకోవడం సర్వసాధారణం. కార్మిక చట్టాలను ఐ.టి. రంగంలో కూడా అమలుకై పోరాటం ఈనాడు అత్యంత అవసరం. కార్మిక చట్టాలు అమలు చేయబోమని పాలకవర్గాలు బహుళజాతి కంపెనీలకు హామీలిస్తూ దేశంలోకి స్వాగతిస్తున్నాయి. అసంఘటితరంగంలో అయితే సరేసరి. ఇటీవల ప్రభుత్వం కాంట్రాక్టు, పార్ట్‌టైం ఉద్యోగుల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్ సోర్సింగ్‌లోను కార్మిక చట్టాల నియమాలు అమలులో లేవు. నిరుద్యోగాన్ని, బలహీనతలను ఆసరా చేసుకొని వాళ్ళచే 10,12 గంటలు పనిచేయిస్తున్నారు. ఇది విద్యా, వైద్య రంగాల్లో ప్రయివేటీకరణ పెరిగిన కొద్దీ సర్వీసు భద్రత తక్కువవుతుంది కాబట్టి శ్రమదోపిడీ కూడా పెరుగుతుంది.

## పోలింగ్ విధులపై నేటినుంచి శిక్షణ

**భూపాలపల్లి,ఏప్రిల్30:** లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ విధులపై మే 1, 2 ,3 తేదీల్లో ట్రైనింగ్ క్లాసులు నిర్వహించనునట్లు జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహణ తదుపరి పీవో, ఏపీవోలకు విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. మే 1, 2న 397 మంది పీఓలు, 425 మంది ఏపీఓలకు, 3న 789 మంది ఓపీవోలకు శిక్షణ ఉంటుందన్నారు.ఉదయం 9 గంటలకు భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మాంటిసోరి ఉన్నత పాఠశాలలో రిపోర్టు చేయాలన్నారు. శిక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలని స్టాఫ్ మేనేజ్?మెంట్ ఆఫీసర్లను ఆయన ఆదేశించారు. అంతకుముందు కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ భవేశ్ మిశ్రా 18 దరఖాస్తులను స్వీకరించారు.

## లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి ప్రియాంక దూరం

### ఎన్నికల ప్రచారంలో పాల్గొనేలా వ్యూహం



**న్యూఢిల్లీ,ఏప్రిల్30:** లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఒక్క సీటు నుంచి పోటీ చేయకుండా దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తే పార్టీకి మంచి ఫలితాలు వస్తాయని ఆమె భావిస్తున్నట్లుగా సమాచారం. అంతేకాకుండా తాను పోటీ చేస్తే వారసత్వంపై విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రియాంక అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో పోటీకి దూరంగా ఉంటూ పార్టీ తరుపున ప్రచారం చేయాలని ప్రియాంక ఫిక్స్ అయినట్లుగా తెలుస్తోంది. మే 3వ తేదీ నుంచి ఆమె యూపీలో ప్రచారం ప్రారంభించనున్నట్లు సమాచారం. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అమేథీ, రాయ్‌బరేలీ లోక్ల సభ స్థానాల్లో ఎవరు పోటీ చేస్తారనేదానిపై మరో 24 గంటల్లో క్లారిటీ రానుంది. అమేథీ నుంచి పోటీ చేసేందుకు ప్రియాంక భర్త రాబర్ట్ వాద్రా ఆసక్తి చూపుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ రెండు స్థానాలకు ఐదో విడతలో భాగంగా మే 20వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఇక అమేథీ నుంచి బీజేపీ తమ అభ్యర్థిగా స్మృతి ఇరానీని ప్రకటించగా ఆమె నిన్న నామినేషన్ వేశారు. ఇక రాహుల్ గాంధీ గతంలో కేరళలోని వాయనాడ్ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి భారీ మెజార్టీతో గెలిచారు. దీంతో మళ్లీ అక్కడినుంచే పోటీకి దిగారు.

## పదేళ్ల పాలనలో అన్నీ అవినీతి, అక్రమాలు

- అయినా మళ్లీ అబద్దాలతో మోసం చేసే యత్నం
- కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి విక్రమార్క



**ఖమ్మం,ఏప్రిల్30:** పదేళ్లు పాలన చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నోటికొచ్చిన అబద్దాలు మాట్లాడుతున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పాపాలపై స్పందించకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు నానా తంటాలు పడుతున్నారని మండిపడ్డారు. తాము చేసిన ఆరోపణలపై ఇంతవరకు స్పందించలేదన్నారు. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, చిప్ప అందించిన ఘనుడు కెసిఆర్ అన్నారు. మంగళవారం కూసుమంచిలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భట్టి మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూం ఇళ్ళు, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి ఒక్క హామీని కూడా అమలు చేయని ఆయన ఈరోజు మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలో రాగానే ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రెండు వందల ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, రూ.500 కే గ్యాస్ పథకాలు అమలు చేశామని తెలిపారు. రైతులపైన కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉందన్నారు. తాము వచ్చిన మూడు నెలల్లోనే రైతులకు ఇన్సూరెన్స్ కట్టించామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల మెస్ బిల్లులు కట్టకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీకునే జీతాలు ఇస్తున్నామన్నారు. సిగ్గులేకుండా కరెంటు పోతుందని మాజీ ముఖ్యమంత్రి తన స్థాయిని మర్చిపోయి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గత ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను బండకేసి బాది ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారన్నారు. రామచంద్రస్వామి సన్నిధిలో పేదలకు ఇళ్ళు ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఐదు వేలు ఇళ్ళు ఇస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇంటికి ఎస్సీ, ఎస్టీలకు రూ.6 లక్షలు ఇస్తామన్నారు. ఈ దేశ సంపదను వారికి అనుకూలంగా ఉన్న వారికి దోచిపెడుతు న్నారని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ చేతులు కలిపి దేశాన్ని దోపిడీ చేయాలని చూస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భట్టి విక్రమార్క కోరారు.

## తెలంగాణలో మళ్లీ కెసిఆర్‌దే హవా

### గడపగడపకు ప్రచారంలో జగదీశ్ రెడ్డి




**సూర్యాపేట,ఏప్రిల్30:** తెలంగాణలో మళ్లీ కేసీఆర్ హవా మొదలైంది. కేసీఆర్‌తోనే తమకు రక్ష అని ప్రజలు నమ్ముతున్నారని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సూర్యాపేట నియోజ కవర్గంలో ఇంటింటికి ప్రచారానికి జగదీష్ రెడ్డి శ్రీకారం చుట్టారు. సూర్యాపేట రూరల్ మండలం సోలిపేట, సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పలు వార్డులలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. నాలుగేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ కక్షపూరిత వైఖరి, నిర్లక్ష్యం, అవగాహన రాహిత్యంతో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజలే మాకు వివరిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు తోడు దొంగలే అని, వారి రాద్దాంతాలను ప్రజలు గమించారని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ లోపాయకారీ ఒప్పందాలు ఒక్కొక్కొటిగా బహిర్గతమైతున్నాయని వివరించారు. బీజేపీ ముస్లిం రిజర్వేషన్ల రద్దు పేరుతో మొత్తం రిజర్వేషన్ల రద్దుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. ÷రిళిటీసుల డ్రామాతో మోదీతో రేవంత్ లోపాయికారీ ఒప్పందం బయటపడిందన్నారు.

# కోల్‌కతా కమాల్.. ఢిల్లీపై ఘన విజయం

## రాణించిన చక్రవర్తి, సాల్ట్




కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటింది. గత మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ చేతిలో ఘోర ఓటమి ఎదుర్కొన్న కోల్‌కతా..సొంత ఇలాఖా ఈడెన్‌గార్డెన్స్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ భరతం పట్టింది. వైభవ్ అరోరా ఆదిలోనే ఢిల్లీని దెబ్బకొట్టగా, మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి మిడిల్‌ను కుప్పకూల్చాడు. వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయిన క్యాపిటల్స్.. ఆఖర్లో కుల్దీప్‌యాదవ్ బ్యాటింగ్‌తో పరువు దక్కించుకుంది. లక్ష్యఛేదనలో ఫిల్‌సాల్ట్ బౌండరీలతో దుమ్మురేపితే..శ్రేయాస్ అయ్యర్, వెంకటేశ్ అయ్యర్ గెలుపు లాంఛనాన్ని పూర్తి చేశారు. ఈ విజయంతో ప్లేఆఫ్స్ బెర్తుకు మరింత చేరువ కాగా, ఢిల్లీ మరో ఓటమిని ఖాతాలో వేసుకుంది. కోల్‌కతా: ఈడెన్‌గార్డెన్స్‌లో చప్పగా సాగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై కోల్‌కతా నైట్‌రైడర్స్‌దే పైచేయి అయ్యింది. సోమవారం జరిగిన మ్యాచ్‌లో కేకేఆర్ 7 వికెట్ల తేడాతో ఢిల్లీపై భారీ విజయం సాధించింది. తొలుత టాస్ గెలిచిన ఢిల్లీ..బ్యాటింగ్ ఎంచుకుంది. గత మ్యాచ్‌లో రికార్డులు బద్దలైన వేళ ఈ మ్యాచ్‌లోనూ పరుగుల వరదే అనుకున్న అభిమానులకు నిరాశే ఎదురైంది. వరుణ్ చక్రవర్తి(3/16), హర్షిత్ రానా(2/28), వైభవ్ అరోరా(2/29) ధాటికి ఢిల్లీ 20 ఓవర్లలో 153/9 స్కోరు చేసింది. కుల్దీప్‌యాదవ్(35 నాటౌట్) టాప్ స్కోరర్‌గా నిలువగా, ప్రధాన బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు.భీకరమైన ఫామ్‌లోఉన్న జేక్ ఫ్రేజర్(12) తీవ్రంగా నిరాశపరిచాడు. గాయం నుంచి కోలుకుని జట్టులోకి వచ్చిన అరోరా..ఢిల్లీని ఘోరంగా దెబ్బకొట్టగా, మిగతా పనిని చక్రవర్తి పూర్తి చేశాడు. ఆ తర్వాత స్వల్ప లక్ష్యఛేదనలో కేకేఆర్ ఓపెనర్ ఫిల్ సాల్ట్(33 బంతుల్లో 68, 7ఫోర్లు, 5 సిక్స్‌లు) జట్టుకు అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. పసలేని ఢిల్లీ బౌలింగ్‌ను చీల్చిచెండాడుతూ సాల్ట్ బౌండరీలతో విరుచుకుపడ్డాడు. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(33 నాటౌట్), వెంకటేశ్ అయ్యర్(26 నాటౌట్) రాణించారు. అక్షర్‌పటేల్(2/25)కు రెండు వికెట్లు దక్కాయి. చక్రవర్తికి 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

**ఢిల్లీ టపాటపా:**

తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీకి సరైన శుభారంభం దక్కలేదు. కోల్‌కతా ముందు భారీ లక్ష్యాన్ని నిర్దేశిద్దామనుకున్న ఢిల్లీని ఆదిలోనే వైభవ్ అరోరా దెబ్బతీశాడు. ఓపెనర్ పృథీషా(13)ను ఔట్ చేసి ఢిల్లీ వికెట్ల పతనానికి నాంది పలికాడు. షాట్ ఆడబోయిన షా..కీపర్ సాల్ట్‌కు క్యాచ్ ఇచ్చి తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. లీగ్‌లో సూపర్ ఫామ్‌మీదున్న జేక్ ఫ్రేజర్‌ను సాల్ట్ పెవిలియన్ సాగనంపాడు. దీంతో ఢిల్లీ 30 పరుగులకే ఓపెనర్లను కోల్పోయింది. ఆ తర్వాత క్రీజులోకొచ్చిన అభిషేక్ పోరెల్(18), షాయి హోప్(6) విఫలమయ్యారు. హోప్‌ను అరోరా క్లీన్‌బౌల్డ్ చేస్తే..పోరెల్..రానాకు వికెట్ సమర్పించుకున్నాడు.ఇన్నింగ్స్ నిలబెట్టేందుకు ప్రయత్నించిన కెప్టెన్ రిషబ్ పంత్(27) క్రీజులో నిలదొక్కుకోలేకపోయాడు. వరుణ్ బౌలింగ్‌లో శ్రేయాస్‌కు క్యాచ్ ఇచ్చి ఐదో వికెట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత అక్షర్‌పటేల్(15), స్టబ్స్(4), కుశాగ్ర(1) ఘోరంగా నిరాశపరిచారు. ఆఖర్లో కుల్దీప్‌యాదవ్ బ్యాటు ఝులిపిస్తూ ఐదు ఫోర్లు, ఒక సిక్స్ కొట్టడంతో ఢిల్లీ 150 పరుగుల మార్క్ అందుకుంది. లేకపోతే స్వల్ప స్కోరుకు పరిమితయ్యేది.

ఆడుతూ పాడుతూ:

ఢిల్లీ నిర్దేశించిన స్వల్ప లక్ష్యఛేదనను కోల్‌కతా ఆడుతూ పాడుతూ ఛేదించింది. ఓపెనర్ సాల్ట్ మొదటి నుంచే ఢిల్లీ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. లిజార్డ్ విలియమ్స్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే ఢిల్లీ ఓటమి ఖరారైంది. ఈ ఓవర్లో 23 పరుగులు వచ్చాయి. ఖలీల్ అహ్మద్ తొలి ఓవర్ మొదటి బంతికే సాల్ట్ ఔటయ్యే ప్రమాదం నుంచి బయటపడ్డాడు. సాల్ట్ ఇచ్చిన క్యాచ్‌ను విలియమ్స్ విడిచిపెట్టడంతో లైఫ్ దక్కింది. ఇక అక్కణ్నుంచి వెనుదిరిగి చూసుకోని సాల్ట్ బౌండరీలతో చెలరేగాడు.

బౌలర్ ఎవరన్నది లెక్కచేయని సాల్ట్ ఈ క్రమంలో 26 బంతుల్లోనే అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. దీంతో పవర్ ప్లే ముగిసే సరికి వికెట్ కోల్పోకుండా 79 పరుగులు చేసింది. అక్షర్ బౌలింగ్‌లో సునీల్ నరైన్(15) ఔటయ్యాడు. మూడో డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన రింకూసింగ్(11) నిరాశపరిచినా..శ్రేయాస్, వెంకటేశ్ మరో వికెట్ పడకుండా జాగ్రత్తపడుతూ జట్టును గెలుపు తీరాలకు చేర్చారు. వీరిని విడదీసేందుకు పంత్ ప్రయత్నించినా..ఢిల్లీ పేలవ ఫీల్డింగ్ అవకాశాలను దెబ్బతీసింది.



# భవానీ దేవీకి షాక్..

## పారిస్ ఒలింపిక్స్

## బెర్తు దక్కించుకోవడంలో విఫలం

మూడేండ్ల క్రితం టోక్యో (జపాన్) వేదికగా ముగిసిన ఒలింపిక్స్‌లో భాగంగా భారత్ తరఫున ఫెన్సింగ్ ఆడిన తొలి క్రీడాకారిణిగా గుర్తింపు పొందిన భవానీ దేవీ పారిస్ ఒలింపిక్స్ బెర్తును దక్కించుకోవడంలో విఫలమైంది.యూఏఈలోని ఫుజైర వేదికగా జరుగుతున్న ఆసియా ఒషియానియా జోనల్ ఒలింపిక్ క్వాలిఫయర్స్‌లో ఆమె సెమీస్‌లోనే నిష్క్రమించింది. ఈ టోర్నీ ఫైనల్‌లో గెలిచిన విజేతలు మాత్రమే విశ్వక్రీడలకు అర్హత సాధించనుండగా ఒలింపిక్స్‌కు ఇవే చివరి క్వాలిఫయర్స్.

# టాప్స్‌లోకి ఆర్చర్ దీపిక

ఢిల్లీ: రెండ్రోజుల క్రితమే షాంఘై వేదికగా ముగిసిన ఆర్చరీ వరల్డ్ కప్ గ్రూప్ స్టేజ్-1లో మహిళల వ్యక్తిగత రికర్వ్ ఈవెంట్‌లో రజతం గెలిచిన భారత సీనియర్ రికర్వ్ ఆర్చర్ దీపికా కుమారి టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ (టాప్స్)లో చోటు దక్కించుకుంది. ఈ మేరకు కేంద్ర క్రీడా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఉన్న మిషన్ ఒలింపిక్ సెల్ (ఎంవోసీ) సోమవారం ఈ నిర్ణయం తీసుకుంది.గతేడాది బిడ్డకు జన్మనివ్వడంతో ఆటకు దూరమైన దీపిక.. ఇటీవల దేశవాళీతో పాటు అంతర్జాతీయ స్థాయిలోనూ రాణిస్తోంది. దీపికతో పాటు మరో ఆర్చర్ మృణాల్ చౌహాన్, స్క్వాష్ ప్లేయర్లు అనంత్ సింగ్, అభయ్ సింగ్, వెలవన్ సెంథిల్ కుమార్‌నూ టాప్స్‌లో చేర్చుతున్నట్టు ఎంవోసీ ప్రకటనలో పేర్కొంది.




# పాక్‌లో చాంపియన్స్ ట్రోఫీ.. వేదికలు ఖరారు చేసిన పీసీబీ




లాహోర్: వచ్చే ఏడాది పాకిస్థాన్ ఆతిథ్యమివ్వనున్న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో వేదికలను పాక్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఖరారు చేసింది. పాక్‌లోని ప్రఖ్యాత లాహోర్ (గడాఫీ), కరాచీ (నేషనల్ స్టేడియం), రావల్పిండి స్టేడియాలలో మ్యాచ్‌ల నిర్వహించేందుకు సన్నాహకాలు చేస్తున్నట్టు పీసీబీ చీఫ్ మోహిసీన్ నక్వీ తెలిపాడు.ఈ స్టేడియాలలో వసతులు, అంతర్జాతీయ స్థాయిలో సదుపాయాలు కల్పించేందుకు గాను అభివృద్ధి పనులు చేపట్టామని, వాటిని రాబోయే నాలుగైదు నెలల్లో పూర్తిచేశామని వెల్లడించాడు. దీనిపై ఐసీసీ అధికారిక ప్రకటన వెలువరించాల్సి ఉంది.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్30:** దేశంలో బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గుముఖం పడుతున్నాయి. ఏప్రిల్ నెలలో పరుగులు పెట్టిన పసిడి ధర.. నెల చివరిలో కాస్త స్వల్పంగా తగ్గుతూ వస్తోంది. ఏప్రిల్ 30వ తేదీన పది గ్రాముల బంగారం ధరపై స్వల్పంగా తగ్గింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,540 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.72,590 ఉంది. ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.67,390 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.73,520 ఉంది. ఇక దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,540ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,590 ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.66,690 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,740 ఉంది. ఇక హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,540 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,590 ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 66,540 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,590 ఉంది. ఇక దేశంలో కిలో వెండి ధర రూ.83,900 ఉంది.ఇండియన్ బులియన్ జువెలర్స్ అసోసియేషన్ విడుదల చేసిన ధరలు వివిధ స్వచ్ఛతలతో కూడిన బంగారం ప్రామాణిక ధర గురించి సమాచారాన్ని అందజేస్తాయి. ఈ ధరలన్నీ పన్ను, మేకింగ్ ఛార్జీలకు ముందు ఉంటాయి. కానీ వాటి ధరలలో జీఎస్టీ ఉండదు. ఆభరణాలను కొనుగోలు చేసేటప్పుడు, పన్నులు కూడా ఉన్నందున బంగారం లేదా వెండి ధరలు ఎక్కువగా ఉంటాయని గుర్తించుకోవాలి. మీరు బంగారాన్ని కొనుగోలు చేయాలనుకుంటే బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్‌మార్క్‌తో ఎల్లప్పుడూ ధృవీకరించబడిన బంగారాన్ని కొనుగోలు చేయాలి. కొత్త నిబంధన ప్రకారం, ఆధార్ కార్డుపై 12 అంకెల కోడ్ ఉన్నట్లే, బంగారంపై కూడా 6 అంకెల హాల్‌మార్క్ కోడ్ ఉంటుంది. దీన్ని హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ అంటారు.

# భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు

## దేశీయ ఎగుమతులకు దెబ్బే: ఎఫ్ఐఈవో

### ఈ ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో పతనానికి అవకాశం

### డిమాండ్‌పై భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ప్రభావం: ఎఫ్ఐఈవో



**న్యూఢిల్లీ** భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు.. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో దేశీయ ఎగుమతుల్ని ప్రభావితం చేయవచ్చని భారతీయ ఎగుమతి సంస్థల సమాఖ్య (ఎఫ్ఐఈవో) ఆందోళన వ్యక్తం చేసింది. ఆయా దేశాల్లో నెలకొన్న ఉద్రిక్తకర పరిస్థితులు.. అంతర్జాతీయ మార్కెట్‌లోని డిమాండ్‌ను దెబ్బ తీయవచ్చని ఎఫ్ఐఈవో డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ అభిప్రాయపడ్డారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధం.. అంతర్జాతీయ అనిశ్చితికి దారి తీసిందని, ఇప్పటికే గత ఆర్థిక సంవత్సరం (2023-24) భారతీయ ఎగుమతులు తగ్గాయని గుర్తుచేశారు.అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2022-23)తో పోల్చితే దిగుమతులు 3.11 శాతం పడిపోయి 437 బిలియన్ డాలర్లకే పరిమితమయ్యాయి. దిగుమతులూ 8 శాతం పతనమై 677.24 బిలియన్ డాలర్లుగా ఉన్నట్టు తాజాగా తెలియజేశారు. 'అంతర్జాతీయ మార్కెట్‌లో ఈ రకమైన విపత్కర పరిస్థితులు ఇలాగే కొనసాగితే.. తప్పక డిమాండ్ పడిపోతుంది. ఈ ఏప్రిల్-జూన్ త్రైమాసికం గణాంకాల్లోనే అది కనిపించవచ్చు' అని అజయ్ సహాయ్ అన్నారు. కాగా, భౌగోళిక రాజకీయ అనిశ్చిత పరిస్థితులతోపాటు అధిక ద్రవ్యోల్బణం, పెరిగిన వడ్డీరేట్లు కూడా డిమాండ్ మందగమనానికి కారణమేనని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే రాబోయే రోజుల్లో ఐరోపా దేశాల్లో ఈ మందగమనం తీవ్రత ఎక్కువగా ఉండొచ్చన్నారు.

**ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంపై..**

ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం ప్రభావంపై అజయ్ మాట్లాడుతూ.. భారత్ నుంచి యూఏఈ, ఇరాన్‌లకు వెళ్లే ఇంజినీరింగ్ ఉత్పత్తులకు డిమాండ్ పడిపోవచ్చని చెప్పారు. ఆభరణాల ఎగుమతులకూ ఇబ్బందేనన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ఈ రంగాల్లోని వ్యాపార, పారిశ్రామిక వర్గాలకు ద్రవ్యపరమైన దన్నునివ్వాలన్నారు. ప్రధానంగా ఎగుమతిదారులకు వడ్డీ రాయితీలను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇదిలావుంటే భారత్ నుంచి ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్స్, టెలీకమ్యూనికేషన్, మెషినరీ, ఆటో, ఫార్మా, మెడిసిన్, డయాగ్నోస్టిక్స్ వంటి సాంకేతిక, నైపుణ్య ఆధారిత రంగాల ఎగుమతులు 2030 నాటికి లక్ష కోట్ల డాలర్ల మార్కును తాకగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అయితే దుస్తులు, పాదరక్షలు, రత్నాలు-ఆభరణాల వంటి కార్మిక శక్తి ఆధారిత రంగాల వాటా దేశీయ ఎగుమతుల్లో పడిపోతున్నదని ఒకింత ఆందోళన వెలిబుచ్చారు.

# పెరిగిన నగదు వాడకం

## ఏటీఎంల నుంచి జోరుగా క్యాష్ విత్‌డ్రాయల్స్ వెల్లడించిన సీఎంఎస్ ఇన్ఫోసిస్టమ్స్



ముంబై,: భారత్.. మళ్లీ నగదు లావాదేవీల వైపు వెళ్తున్నదా? అంటే అవుననే సమాధానమే వినిపిస్తున్నది. దేశంలో గత ఆర్థిక సంవత్సరం (2023-24) ఏటీఎంల నుంచి నెలవారీ నగదు ఉపసంహరణల సగటు రూ.1.43 కోట్లుగా ఉన్నదని ప్రముఖ క్యాష్ లాజిస్టిక్స్ కంపెనీ సీఎంఎస్ ఇన్ఫోసిస్టమ్స్ తాజాగా తెలియజేసింది. కేంద్ర ప్రభుత్వం డిజిటల్ ఇండియా అంటూ ఊదరగొడుతున్న నేపథ్యంలో నిజంగా ఇది ప్రాధాన్యత గల అంశమే. ఓవైపు యూపీఐ పేమెం ట్స్ రికార్డు స్థాయిలో జరుగుతున్నా.. ప్రజల్లో నగదు వినియోగానికున్న ప్రాముఖ్యత స్పష్టంగా కనిపిస్తుండటం గమనార్హం.ఇక అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2022-23)తో పోల్చితే 2023-24లో ఏటీఎంల్లో 5.51 శాతం క్యాష్ విత్‌డ్రాయల్స్ పెరిగాయని సోమవారం సీఎంఎస్

# ఎక్స్‌యూవీ 3ఎక్స్‌వో.. మహీంద్రా సరికొత్త మాడల్

## ప్రారంభ ధర రూ.7.49 లక్షలు



**న్యూఢిల్లీ** కాంప్యాక్ట్ ఎస్‌యూవీ విభాగాన్ని మరింత బలోపేతం చేసే ఉద్దేశంలో భాగంగా మహీంద్రా అండ్ మహీంద్రా సరికొత్త మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటికే మార్కెట్లో అత్యంత ప్రజాదరణ పొందిన ఎక్స్‌యూవీ 300ని అప్‌డేట్ చేసి డిజైనింగ్, ఫీచర్స్, భద్రత పరంగా పలు మార్పులు చేసి మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చింది.ఈ కారు ప్రారంభ ధర 7.49 లక్షలుగా నిర్ణయించింది.

# ఎంపీ గారి రాసలీలలు..స్పందించిన టాలీవుడ్ హీరోయిన్



జేడీ(ఎస్) యువనేత, హాసన్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ రాసలీలల వీడియోలు కర్ణాటక రాజకీయాలను కుదిపేస్తున్నాయి. దీంతో అతడిపై ఆ పార్టీ సస్పెన్షన్ వేటు వేయడమే కాకుండా.. అతడికి షోకాజ్ నోటిసులు సైతం జారీ చేసింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రజ్వల్ వీడియోలు ప్రత్యర్థి రాజకీయ పార్టీల చేతుల్లో రాజకీయ ఆస్త్రంగా మారాయి. ఇక ఈ లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటకలో బీజేపీతో కలిసి జేడీఎస్ పోటీ చేస్తుంది. ఈ నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు.. బీజేపీని లక్ష్యంగా చేసుకొని విమర్శల దాడికి దిగారు. దీంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సైతం.. ఈ వీడియోలపై తనదైన శైలిలో స్పందించారు.అయితే టాలీవుడ్ హీరోయిన్ పూనమ్ కౌర్‌సైతం ప్రజ్వల్ వీడియోలపై తన అభిప్రాయాన్ని వీడియో ద్వారా తెలియజేశారు. ఒక మంత్రి కుమారుడు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడి బ్లాక్ మెయిల్ చేస్తే.. మరో మంత్రి కుమారుడు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని మండిపడ్డారు.మంత్రి కుమారుడు 2,800 మంది మహిళలను బలవంతంగా లైంగిక వేధింపులకు గురి చేయడమే కాకుండా.. వీడియోలు సైతం తీశారన్నారు. డబ్బు, అధికారం.. రెండు ఉన్న వాళ్లను ఈ ప్రభుత్వం ఏం చేయలేదన్నారు. జర్మనీలో ప్రజ్వల్ హాయిగా ఉన్నాడని తెలిపారు. అయితే అతడికి శిక్ష పడుతుందా? లేదా? అనేది కూడా చెప్పలేమని పూనమ్ కౌర్ అభిప్రాయపడ్డారు.మీ అందరికీ చేతులు జోడించి ఓ మహిళగా ప్రార్థిస్తున్నాను.. మీ కుమార్తెలపై, సోదరి మణులపై ఏ మాత్రం ప్రేమ ఉన్నా... వారితో ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు. అయితే మహిళలను వేధించే వారికి, మహిళలకు గౌరవించని వారికి ఓటు వేయ వద్దని సూచించారు. ఎన్నికల్లో ఓటు ఎవరికీ వేయాలనేది ఆలోచించి వేయాలని విజ్ఞప్తి చేశారు. మహిళలకు రక్షణ కల్పించే వారికే ఓటు వేయండని చెప్పారు. అన్యాయం చేసే వారికి అధికారం ఇవ్వద్దన్నారు. మహిళలను పూజించే దేశంలో ఇలాంటి వారిని గెలిపిద్దామా? అని పూనమ్ కౌర్ ఈ సందర్భంగా ప్రశ్నించారు. మహిళలను బలవంతం చేసిన ప్రజ్వల్ రేవణ్ణను వదిలిపెట్ట వద్దన్నారు. ఈ దేశం రావణ రాజ్యం వైపు వెళ్తుందా? లేక రామ రాజ్యం వైపు వెళ్తుందా? అని ప్రశ్నించారు.

# ఎగ్ ఫ్రీజింగ్ చేయించా : నటి మెహ్రీన్ వెల్లడి




ఇటీవల హీరోయిన్ మృణాల్ ఠాకూర్ చేసిన కామెంట్స్ ఫిల్మ్ వర్గాల్లో హాట్ టాపిక్ అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుత రోజుల్లో సరైన రిలేషన్ షిప్ దొరకడం చాలా కష్టమని.. అందుకే తాను ఎగ్ ఫ్రీజింగ్ గురించి ఆలోచిస్తున్నట్లు చెప్పుకొచ్చింది. దీంతో అసలు ఎగ్ ఫ్రీజింగ్ అంటే ఏంటీ ? అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. ఎగ్ ఫ్రీజింగ్ అంటే వయసులో ఉన్నప్పుడే ఆరోగ్యకరమైన అండాల్ని భద్రపరచుకోవడం. కావాల్సినప్పుడు పిల్లలను కనే వెసులుబాటు కల్పిస్తోన్న ఈ సంతాన పద్దతిని చాలా మంది హీరోయిన్స్ పాటిస్తున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ ఈ ఎగ్ ఫ్రీజింగ్ చేయించుకోగా.. ఇప్పుడు హీరోయిన్ మెహ్రీన్ కూడా ఆ జాబితాలో చేరారు. తాను ఎగ్ ఫ్రీజింగ్ చేయించుకున్నానని.. గత రెండేళ్లుగా దీనికోసం ప్రయత్నిస్తున్నట్లు ఓ వీడియోను షేర్ చేస్తూ అసలు విషయం బయటపెట్టింది. 'ఇది నా వ్యక్తిగత విషయం.. కానీ అందరితో పంచుకోవాలా ?వద్దా? అని చాలాసార్లు ఆలోచించాను. కానీ నాలాంటి చాలా మంది మహిళలు ఈ ప్రపంచంలో ఉన్నారు. ఎప్పుడు పెళ్లి చేసుకోవాలి ?ఎప్పుడు పిల్లలను కనాలి ? అని ఇంకా నిర్ణయించుకోలేకపోతున్నారు. భవిష్యత్తు కోసం ఇది చాలా ముఖ్యం అని నేను భావించాను. దీని గురించి ఎవరు ఎక్కువగా మాట్లాడడం లేదు. కానీ ఇప్పుడు మారుతున్న టెక్నాలజీ సాయంతో మన కోసం మనం మంచి నిర్ణయాలు తీసుకోగలుగుతున్నాం. తల్లి కావాలనేది నా కల. కానీ అందుకు కొన్ని సంవత్సరాలు ఆలస్యం కావచ్చు. అందుకే ఈ ఎగ్ ఫ్రీజింగ్. ఆసుపత్రులంటే భయం ఉన్న నాలాంటి వారికి ఇది పెద్ద సవాలుగా మారింది. ఎందుకంటే హార్మోన్ల ఇంజక్షన్స్ కారణంగా నేను ఆసుపత్రికి వెళ్లిన ప్రతిసారీ కళ్లు తిరిగి పడిపోయాను. ఇది విలువైనదేనా అని అడిగితే కచ్చితంగా అవును అని చెబుతాను. మీరు ఏ పని చేసినా మీకోసమే చేయండి.. ఇందుకు ఎప్పుడూ నా పక్కనే ఉన్న నా గైనకాలజిస్ట్ డాక్టర్ రిమ్మీ.. మా అమ్మకు ధన్యవాదాలు' అంటూ మెహ్రీన్ రాసుకొచ్చారు. ప్రస్తుతం మెహ్రీన్ షేర్ చేసిన వీడియో నెట్టింట వైరలవుతుంది.

# థియేటర్లలో కలెక్షన్ల వర్షం



ఎ బాలీవుడ్ భామలు కరీనాకపూర్ టబు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం లూట్ కేస్ ఫేం రాజేశ్ కృష్ణన్ దర్శకత్వం వహించాడు. మార్చి 29న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. హీస్ట్ కామెడీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ మూవీలో ముగ్గురు భామలు ఎయిర్‌హోస్టెస్‌లుగా నటించారు. తమ అందం, అభినయంతో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయడంలో సక్సెస్ అయ్యారనే చెప్పాలి. ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రూ.80 కోట్లకుపైగా గ్రాస్ సాధించిన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.150 కోట్లు వసూళు రాబట్టింది. థియేటర్లలో సూపర్ వసూళ్లు రాబట్టిన ఈ మూవీ ఇక డిజిటల్ ఎంట్రీ కూడా ఇచ్చేందుకు రెడీ అవుతోంది. %జతీవష% చిత్రం పోస్ట్ థియాట్రికల్ రైట్స్‌ను పాపులర్ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. మే 24 పాపులర్ బిజినెస్ మ్యాన్, కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ ఓనర్ విజయ్ మాల్యా స్టోరీ ఆధారంగా తెరకెక్కింది.అంతర్జాతీయ మార్కెట్‌లో ఈ ఏడాది ఫైటర్ తర్వాత అత్యధిక గ్రాస్ సాధించిన రెండో హిందీ చిత్రంగా నిలిచింది. దిల్జీత్ దోసాంజ్, కపిల్ శర్మ, రాజేశ్ శర్మ ఇతర సహాయక పాత్రల్లో నటించారు. ఈ మల్టీస్టారర్ ప్రాజెక్టును బాలాజీ మోషన్ పిక్చర్స్, అనిల్ కపూర్ ఫిలిమ్స్ అండ్ కమ్యూనికేషన్ నెట్‌వర్క్ బ్యానర్లపై అనిల్ కపూర్, శోభాకపూర్, ఏక్తాకపూర్, రియా కపూర్ సంయుక్తంగా తెరకెక్కించారు.

# శర్వానంద్ మనమే నుంచి ఓ మనమే సాంగ్ లాంఛ్ ఆలస్యం..!



టాలీవుడ్ హీరో శర్వానంద్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి 35గా శ్రీరామ్ ఆదిత్య డైరెక్షన్‌లో నటిస్తున్న మనమే మనమేలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. కొన్ని రోజుల క్రితం లాంఛ్ చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. మరోవైపు నా మాటే అంటూ సాగే ఫస్ట్ సింగిల్‌లో శర్వానంద్ అందమైన భామలతో కలిసి పారిస్‌లో ఛిల్ అవుట్ అవుతూ డ్యాన్స్ చేస్తున్నాడు.కాగా మేకర్స్ ఓ మనమే అంటూ సాగే రెండో సాంగ్ ను ఇవాళ సాయంత్రం 05:04 గంటలకు లాంఛ్ చేయనున్నట్టు ప్రకటించారని తెలిసిందే. మెలోడీలో చిన్న ట్విస్ట్.. సాంగ్ కొంచెం ఆలస్యంగా రానుంది..

# పరిశ్రమలో తగినంత గుర్తింపు రాలేదు


## అగ్ర కథానాయిక ఇలియానా



ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా అగ్ర కథానాయకుల సరసన అలరించారు ఇలియానా. తాజాగా ఆమె ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తాను నటించిన ఓ బాలీవుడ్ చిత్రం తర్వాత దక్షిణాదిలో అవకాశాలు తగ్గాయన్నారు. '2012లో అనురాగ్ బసు దర్శకత్వంలో తెరకెక్కిన 'బర్ఫీ'లో ప్రధానపాత్ర పోషించాను. అప్పటికే నేను దక్షిణాదిలో ఫుల్ బిజీ. బర్ఫీ కథా చాలా నచ్చింది. అలాంటి చిత్రాల్లో అవకాశాలు అరుదుగా వస్తాయనిపించింది. దాన్ని వదులుకోవడం తెలివి తక్కువతనంగా భావించాను. అందుకే ఓకే చేశా. అనుకున్నట్లుగానే అది ప్రేక్షకాదరణ పొందింది. దీంతో అందరూ నేను దక్షిణాదిని వదిలేసి బాలీవుడ్‌కు మకాం మార్చానని అనుకున్నారు. ఇక సౌత్ ఫిల్మ్స్‌లో నటించనని భావించారు. ఆ అపోహతోనే నాకు అవకాశం ఇచ్చేందుకు దర్శకనిర్మాతలు ఆసక్తి చూపలేదు. బాలీవుడ్‌కు వెళ్లాక నేను సినిమాలు ఎంపిక చేసే విధానంలో మార్పు వచ్చింది. చాలా సెలక్టివ్‌గా వ్యవహరించా. ఏ పని అయినా నిజాయితీగా చేస్తా. నా పాత్రకు వందశాతం న్యాయం చేయడానికి ప్రయత్నిస్తాను. కానీ పరిశ్రమకి వచ్చి ఇన్నేళ్లు అవుతున్నా.. నాకు రావాల్సిన గుర్తింపు రాలేదనిపిస్తుంది. దానికి కారణం కూడా తెలీదు' అని చెప్పారు.తాజాగా ఇలియానా 'దో ఔర్ దో ప్యార్'తో ప్రేక్షకులను పలకరించారు. విద్యాబాలన్, ప్రతిక్ గాంధీలు ఇందులో కీలకపాత్రలు పోషించారు. ఇటీవల విడుదలైన ఈ రొమాంటిక్ కామెడీ డ్రామా బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ అందుకుంది. కొన్ని నెలల క్రితం ఆమె ఓ బిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చి మాతృత్వాన్ని ఆస్వాదిస్తోంది.

# లవ్ డ్రామా సినిమాలంటే ఇష్టం

## నటి మాళవికా మోహన్



మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉంటారో తెలిసిందే! ప్రస్తుతం ఆమె చేతిలో తమిళంలో 'తంగలాన్', తెలుగులో 'రాజా సాబ్', హిందీలో 'యుధ్ర' చిత్రాలున్నాయి. అయితే ఈ మూడు చిత్రాలు షూటింగ్‌కు విరామం రావడంతో ఆమె కాస్త చిల్ అవుతున్నారు. ఇటీవల ఫారిన్ ట్రిప్ వేసిన ఆమె ప్రస్తుతం ఇంట్లో ఉంటూ అభిమానులతో నెట్టింట ముచ్చట్లు పెడుతున్నారు. 'ఆస్క్ మాళవిక' అంటూ ట్విటర్‌లో క్వశ్చన్ అండ్ ఆన్సర్ సెషన్ నిర్వహించారు. ఆమె నటిస్తున్న చిత్రాలు, ఇష్టాయిష్టాల గురించి పలువురు నెటిజన్లు అడగగా, ఓ నెటిజన్ మాత్రం అసహనానికి గురయ్యే ప్రశ్న అడిగాడు. ఇంతకీ అతను అడిగిన ప్రశ్న ఏంటంటే.. 'గ్లామర్ షో చేయడం కాకుండా పాత్రకు తగ్గట్లు యాక్ట్ చేయడం ఎప్పుడు మొదలుపెడతారు' అని అడిగాడు. ఆ ప్రశ్నకు అసహనానికి లోనైన మాళవిక 'నేను చేయను. నీకు ఏమైనా ఇబ్బందా?' అంటూ ఘాటుగా సమాధానం ఇచ్చింది. 'ఫీల్ అవ్వకండి మేడమ్', 'మీరు అలాంటి వారికి ఎందుకు ఆన్సర్ ఇస్తారు' అంటూ మరికొందరు అభిమానులు ఆమెను కూల్ చేశారు. తనకు లవ్ డ్రామా, రొమాంటిక్ కామెడీ, థ్రిల్లర్ జానర్ సినిమాలంటే చాలా ఇష్టమని చెప్పారు. కథానాయికల్లో అనుష్కాశెట్టి, సమంత అంటే చాలా ఇష్టమని, ఫస్ట్ సెలబ్రిటీ క్రష్ హృతిక్ రోషన్ అని తెలిపింది.

# చకచకా తండేల్ షూటింగ్



టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య నటిస్తోన్న చిత్రం తండేల్ చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో కోలీవుడ్ భామ సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో పోషిస్తోంది. తండేల్ డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌కు సంబంధించిన వార్త ఇప్పటికే అక్కినేని అభిమానులను ఖుషీ చేస్తోంది.తండేల్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ఎ÷-లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్ దక్కించుకోగా.. తండేలా స్ట్రీమింగ్ రైట్స్‌ను నెట్‌ఫ్లిక్స్ రూ.40 కోట్లకు సొంతం చేసుకుంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన వర్కింగ్ స్టిల్ ఒకటి బయటకు వచ్చింది. చైతూ, సందీప్ వేద్, జబర్దస్త్ మహేశ్, చందూ మొండేటి అండ్ టీం షూటింగ్ లొకేషన్‌లో తీసిన స్టిల్‌ను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. తండేల్ నుంచి లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో చైతూ మత్స్యకారుడిగా మాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు. తండేల్‌లో సాయిపల్లవి పోషిస్తున్న సత్య పాత్ర ఇంట్రడక్షన్ వీడియో ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ మూవీలో సాయిపల్లవి శ్రీకాకుళం అమ్మాయిగా కనిపించనుంది. తండేల్ డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో చైతూ అనుకోకుండా పాకిస్థాన్ పాక్ ప్రాదేశిక జలాల వెంబడి అరెస్టైన మత్స్యకారుడి పాత్రలో కనిపించబోతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. తండేల్ 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. టాప్ బ్యానర్ గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా ఇది.

# శబరి నుంచి అలసిన ఊపిరి పాట విడుదల




కోలీవుడ్ బ్యూటీ వరలక్ష్మి శరత్‌కుమార్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న నటిస్తోన్న చిత్రం శబరి. అనిల్ కట్జ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం మల్టీలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతోంది. ఇప్పటికే మేకర్స్ శబరి ప్రపంచాన్ని పరిచయం చేస్తూ రిలీజ్ చేసిన వీడియోలో? వరలక్ష్మి శరత్‌కుమార్ బైక్‌పై స్టైలిష్ గా రైడ్ చేస్తున్న విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం నుంచి అలసిన ఊపిరి సాంగ్‌ను లాంఛ్ చేశాడు డైరెక్టర్ కరుణకుమార్. వరలక్ష్మి సోలో ట్రాక్ సినిమాకు హైలెట్‌గా నిలవనుందని విజువల్స్ చూస్తే అర్థమవుతోంది. ఈ సందర్భంగా కరుణకుమార్ మాట్లాడుతూ.. పాట లిరిక్స్, విజువల్ ప్రెజెంటేషన్ నాకు బాగా నచ్చాయి. సినిమాలో చూపించిన తల్లీ కూతుళ్ల సెంటిమెంట్ యూనివర్సల్ స్థాయిలో ఉంది. సినిమా కోసం టీమ్ తమ మనస్సు పెట్టి పనిచేసింది. వరలక్ష్మి లేడీ ఓరియెంటెడ్ పాత్రలో అద్భుతంగా నటిస్తోంది. దర్శకుడు అనిల్ కట్జ్ చాలా ఆసక్తికరమైన విషయాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాడని మాత్రం ఖచ్చితంగా చెప్పగలనన్నాడు. వరలక్ష్మి శరత్ కుమార్ కూతురితో కలిసి అటవీ ప్రాంతంలో ఉన్న ఓ ఇంటికొస్తుంది. అయితే ఆ ఇంట్లోకి గుర్తు తెలియని ఆగంతుడు ప్రవేశిస్తాడు.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com